# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 17-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:120 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### గుహలో పిల్లలతో రష్యన్ మహిళ...

ఇటీవల కర్ణాటక అటవీ ప్రాంతంలోని ఒక గుహలో ఇద్దరు చిన్నారులతో కలిసి రష్యన్ మహిళ నివసిస్తున్న ఘటన వార్తల్లో నిలిచింది. ఇప్పుడు ఆ పిల్లలకు తండ్రిని తానే అంటూ ఇజ్రాయెల్ దేశానికి చెందిన డ్రోర్ గోల్డ్‌స్టెయిన్ అనే వ్యక్తి తెరపైకి వచ్చాడు. ఆ పిల్లల సంరక్షణ తనకి ఇవ్వాలని గోల్డ్‌స్టెయిన్ కోరుతున్నాడు. “నేను కేవలం తండ్రిగా ఉండాలనుకుంటున్నాను, నా పిల్లలను కలవాలని ఉంది” అని అన్నాడు.

### విజయవాడలో జంట హత్యల కలకలం

విజయవాడలో జంటహత్యలు కలకలం రేపాయి. నగర నడిబొడ్డున ఇద్దరు యువకులు దారుణ హత్యకు గురయ్యారు. మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులను ఓ వ్యక్తి పొడిచి పరారైనట్లు సమాచారం. రక్తపు మడుగులో పడి ఉన్న రెండు మృతదేహాలు చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటన గవర్నర్‌పేటలోని అన్నపూర్ణ థియేటర్ సమీపంలో చోటుచేసుకుంది.

## బనకచర్ల ప్రాజెక్టు కడతామనే

# ప్రతిపాదన రాలేదు

### టెలీమెట్రీలకు ఆంధ్రప్రదేశ్ అంగీకరించింది: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- అలాంటప్పుడు ఆపాలనే చర్చ కూడా ఉండదని వ్యాఖ్య
- రిజర్వాయర్లు, కెనాళ్ల వద్ద టెలిమెట్రీలు ఏర్పాటు చేస్తామని ఏపీ చెప్పిందని వెల్లడి
- యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తామని చెప్పిందన్న మంత్రి
- గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించిందని విమర్శలు
- జలశక్తి శాఖ మంత్రి ఆధ్వర్యంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి సమావేశం
- దాదాపు గంటన్నర పాటు సమావేశం
- కేంద్రం ఎదుట వాదనలు వినిపించిన ఇరు రాష్ట్రాలు
- కేంద్రం కేవలం నిర్వాహక పాత్ర పోషించిందన్న రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,జూలై16,(నిజం చెపుతాం) అన్ని రిజర్వాయర్లు, కాలువల వద్ద టెలీమెట్రీలను ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన టెలీమెట్రీలను ఏర్పాటు చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపిందని ఆయన అన్నారు. కృష్ణా నదీ జలాల వినియోగం లెక్కలపై అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. టెలీమెట్రీలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామని, కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయిస్తుందని ఆయన తెలిపారు. టెలీమెట్రీల ఏర్పాటుపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో టెలీమెట్రీలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు.

## రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం

# అధికార యంత్రాంగం పని చేస్తోంది

- ఫుల్ టైమ్ హోంమంత్రి లేకపోతే ఏం జరుగుతుందో చూస్తున్నాం
- 24 గంటల్లోనే ఇద్దరు రాజకీయ నాయకులు హత్యకు గురయ్యారన్న కేటీఆర్
- క్షీణిస్తున్న శాంతిభద్రతలు ప్రభుత్వానికి విపత్తుగా మారాయని వ్యాఖ్య
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,జూలై16,(నిజం చెపుతాం) నిన్న హైదరాబాద్ లోని మలక్ పేట్ లో సీపీఐ నేత చందునాయక్ ను దుండగులు తుపాకీతో కాల్చి చంపిన సంగతి తెలిసిందే. మరోవైపు మెదక్ జిల్లాలో కాంగ్రెస్ నేత, పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అనిల్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర యంత్రాంగం మొత్తం వ్యక్తిగత ప్రతీకార రాజకీయాల కోసం, రాజకీయ ప్రత్యర్థులను వేధించడం కోసం పని చేస్తే ఏం జరుగుతుందో చూస్తున్నామని కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి ఫుల్ టైమ్ హోంమంత్రి లేకపోతే ఏం జరుగుతుందో చూస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి, ఆయన సోదరులు రాష్ట్రాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని నడిపిస్తే ఏం జరుగుతుందో చూస్తున్నామని అన్నారు. ఎలాంటి అనుభవం, అవగాహన లేని వ్యక్తి సీఎం కుర్చీలో కూర్చుంటే ఏం జరుగుతుందో చూస్తున్నామని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో శాంతిభద్రతల పర్యవేక్షణలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా ఉండేదని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ హయాంలో 24 గంటల్లోనే ఇద్దరు రాజకీయ నాయకులు హత్యకు గురయ్యారని అన్నారు. క్షీణిస్తున్న శాంతిభద్రతలు, అభద్రతాభావం రేవంత్ ప్రభావానికి ఓ విపత్తుగా మారిందని చెప్పడానికి ఇది ఒక స్పష్టమైన ఉదాహరణ అని చెప్పారు.

## బీసీ రిజర్వేషన్లను సబ్

# కేటగిరైజేషన్ చేయాలి



- 25 వేల మంది ప్రజాప్రతినిధులు అయ్యే వరకు మా పోరాటం ఆగదు
- రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు ఫలాలు దక్కాలన్న కవిత
- బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలన్న కవిత
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,జూలై16,(నిజం చెపుతాం) 25 వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యేంత వరకు తమ పోరాటం ఆగదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఆ 25 వేల పదవుల్లో సగం మహిళలకు కేటాయించే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. బంజారాహిల్స్‌లోని తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72 కులాల ప్రతినిధులతో కవిత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాల కోసం సబ్ కోటా ఉండాలని ఆమె కొత్త డిమాండ్‌ను తెరపైకి తీసుకువచ్చారు. సర్పంచ్‌లు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.



## కాళేశ్వరం కూలిపోతే ప్రపంచ వింత

# అవుతుంది

- కేంద్ర జలశక్తి మంత్రితో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశం
- బనకచర్ల అంశం ఒకటే అజెండాగా పెడితే చర్చకు రాలేమని ఇప్పటికే స్పష్టం చేశామన్న కోమటిరెడ్డి
- కృష్ణా జలాలను చంద్రబాబు, జగన్ అక్రమంగా తరలించారు

## కేసులు కొట్టివేయాలని మంత్రి

# ఉత్తమ్ కుమార్ రెడ్డి పిటిషన్

- ఎన్నికల సమయంలో ఉత్తమ్ కుమార్ రెడ్డిపై కేసులు
- నేరేడుచర్ల, మఠంపల్లి పోలీస్ స్టేషన్లలో కేసులు
- కేసులు కొట్టివేయాలని మూడు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేసిన మంత్రి
- తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసిన హైకోర్టు



## పాక్‌లో ఆకస్మిక వరదలతో 116 మంది మృతి



జూన్ 26 నుంచి పాకిస్తాన్ అంతటా కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదల కారణంగా కనీసం 116 మంది మరణించగా, 253 మంది గాయపడ్డారని ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపింది. ఎన్డీఎంఏ తాజా నివేదిక ప్రకారం, వర్ష సంబంధిత సంఘటనల కారణంగా గత 24 గంటల్లో మరో ఐదు మరణాలు, 41 మంది గాయాలు నమోదయ్యాయి. తూర్పు పంజాబ్ ప్రావిన్స్ లో అత్యధికంగా 44 మంది మరణించగా, వాయువ్య ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ లో 37 మంది, దక్షిణ సింధ్ ప్రావిన్స్ లో 18 మంది, నైరుతి బలూచిస్తాన్ ప్రావిన్స్ లో 16 మంది మరణించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీమళ్లీ

# ఆశీర్వదించాలి

- ప్రతి జిల్లాలో ఒక పామాయిల్ పరిశ్రమ
- ఆయిల్ పామ్ తోటలతో తక్కువ శ్రమ ఎక్కువ ఆదాయం
- ఇల్లు ఇచ్చినా.. రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



హైదరాబాద్,జూలై16,(నిజం చెపుతాం) పెద్దపల్లి జిల్లాలో బుధవారం నాడు నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు సభలో మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... ఏ వ్యాపారమైనా మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్తున్నారని పేర్కొన్నారు. ఇల్లు ఇచ్చినా.. రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వదిస్తే.. ఇల్లు అయినా.. ప్రభుత్వం అయినా చల్లగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ హామీలు నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ. 21 వేలు కోట్లు వేశామన్నారు. పంటలు వేసే సమయంలోనే రైతు భరోసా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని చెప్పారు.రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లు వేశామని తెలిపారు. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ను రైతులు సాగు చేయాలని పిలుపునిచ్చారు.

# నిన్నటి తరం ఆయుధాలతో నేడు విజయం సాధించలేం..

- భారత సైన్యం ఆధునీకరణపై దృష్టి సారించాలన్న సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్
- ఆధునిక యుద్ధ సన్నాహాల్లో సైబర్ దాడులు, డ్రోన్ ఆధారిత దాడులు కీలక పాత్ర పోషిస్తున్నాయని వ్యాఖ్య
- మన శత్రువులు నిరంతరం కొత్త సాంకేతికతలను అవలంబిస్తున్నారన్న జనరల్ చౌహాన్



జూలై16,(నిజం చెపుతాం) ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కోవడానికి సంప్రదాయ ఆయుధాలు సరిపోవని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. భారత సైన్యం అత్యాధునిక సాంకేతికత, ఆధునిక యుద్ధ వ్యూహాలను అవలంబించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ మేరకు గతంలో ‘ఆపరేషన్ సిందూర్’ను ఉదహరిస్తూ ఆధునిక సాంకేతికత ప్రాముఖ్యతను వివరించారు. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన ఒక రక్షణ సదస్సులో అనిల్ చౌహాన్ మాట్లాడుతూ.. సైన్యం ఆధునీకరణపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. “ప్రస్తుత యుద్ధాలను గత కాలపు ఆయుధాలతో గెలవడం సాధ్యం కాదు. ఆధునిక యుద్ధం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్ టెక్నాలజీ, సైబర్ వార్‌ఫేర్, అధునాతన ఆయుధ వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది. ఆపరేషన్ సిందూర్ వంటి కార్యకలాపాలు ఈ వాస్తవాన్ని స్పష్టంగా చూపించాయి” అని ఆయన అన్నారు. ఈ ఆపరేషన్ విజయం ఆధునిక యుద్ధ పద్ధతులు, సాంకేతికత ప్రాముఖ్యతను రుజువు చేసిందని జనరల్ చౌహాన్ పేర్కొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టు కడతామనే ప్రతిపాదన రాలేదు

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశం అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో బనకచర్ల అంశంపై చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల విషయంలో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు అధికారులు, ఇంజినీర్లతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ నుంచి గోదావరి–బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తామనే ప్రతిపాదన ఈ సమావేశంలో రాలేదని ఆయన తేల్చి చెప్పారు. అలాంటి ప్రతిపాదనే రానప్పుడు దానిని ఆపాలనే చర్చ కూడా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని కూడా ఆయన స్పష్టం చేశారు.గతంలో కేసీఆర్ తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేశారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే ఈ సమావేశం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని, కేవలం సమన్వయకర్త పాత్ర మాత్రమే పోషించిందని ఆయన పేర్కొన్నారు.తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన సుమారు గంటన్నర పాటు ఈ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కేంద్రమంత్రి సమావేశమయ్యారు.గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం సింగిల్ పాయింట్ ఎజెండాగా ఆంధ్రప్రదేశ్.. 13 అంశాలతో తెలంగాణ ఈ సమావేశంలో పాల్గొన్నాయి. ఇరు రాష్ట్రాలు తమ తమ వాదనలను కేంద్రం ముందు ఉంచాయి. ఈ సమావేశంలో ముఖ్యమంత్రులతో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, జలవనరుల శాఖ కార్యదర్శులు, ఇంజినీర్లు హాజరయ్యారు.

# 25 వేల మంది ప్రజాప్రతినిధులు అయ్యే వరకు మా పోరాటం ఆగదు

సర్పంచ్‌లు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో, అవకాశాలు దక్కని కులాల కోసం సబ్ కోటా ఇవ్వడం కూడా అంతే ముఖ్యమని కవిత స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని, అది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని ఆమె వెల్లడించారు. ఇదివరకే రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు కేంద్రం వద్ద పెండింగులో ఉన్నాయని ఆమె తెలిపారు.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ కేబినెట్ చేసిన సవరణ తీర్మానం గవర్నర్ వద్ద పెండింగులో ఉందని, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దానికి ఆమోద ముద్ర వేసి బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌పై గెజిట్ విడుదల చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసినా, ఎవరైనా కెవియట్ దాఖలు చేయకుంటే, కోర్టుకు వెళ్లి రిజర్వేషన్లకు అడ్డు తగిలే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రిజర్వేషన్లను పెంచుతూ చట్ట సవరణ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటే, సబ్ కేటగిరైజేషన్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని ఆమె అన్నారు. రాజకీయ అవకాశాలు దక్కని కులాలకు ఫలాలు చేరాలంటే సబ్ కేటగిరైజేషన్ ఒక్కటే మార్గమని ఆమె అభిప్రాయపడ్డారు.

# కాళేశ్వరం కూలిపోతే ప్రపంచ వింత అవుతుంది

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం నేపథ్యంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. ఏపీ ప్రతిపాదిస్తున్న బనకచర్లను ఒప్పుకునే పరిస్థితే లేదని అన్నారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్ట్ అంశం ఒక్కటే అజెండాగా పెడితే చర్చకు రాలేమని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేశామని తెలిపారు. ఇప్పటికే తెలంగాణకు చెందిన కృష్ణా జలాలను చంద్రబాబు, జగన్ ఏపీకి తరలించుకుపోయారని కోమటిరెడ్డి అన్నారు. భవిష్యత్తులో గోదావరిపై నాసిక్ లో ప్రాజెక్టు కడితే తెలంగాణ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే ఒక వింత అని... అది కూలిపోతే ప్రపంచంలో మరో వింతగా మారుతుందని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు మొత్తం కూలిపోతుందని ఇప్పటికే ఎన్డీఎస్ఏ రిపోర్టు కూడా ఇచ్చిందని తెలిపారు.

# కేసులు కొట్టివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిటిషన్..

తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికల సమయంలో ఆయనపై వివిధ పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. నేరేడుచర్ల, మఠంపల్లి పోలీస్ స్టేషన్‌లలో నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ మంత్రి మూడు వేర్వేరు పిటిషన్లను దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ కె. లక్ష్మణ్ విచారణ చేపట్టారు. అనంతరం తదుపరి విచారణను ఈ నెల 18వ తేదీకి వాయిదా వేశారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్

నకిరేకల్ జూలై 16( నిజం చెపుతాం ) బుధవారం నియోజకవర్గ కేంద్రం చీమలగడ్డ మంగళ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఆటో డ్రైవర్ అయిన ఉట్కూరికృష్ణఅనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి దహన సంస్కారాల నిమిత్తం 5000 వేయిల రూపాయలఆర్థిక సహాయం చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్



# ఇందిరమ్మ ఇల్లు అంటే గూడు మాత్రమే కాదు,పేద ప్రజల ఆత్మగౌరవం

**- నేనావత్ బాలు నాయక్**
**- గ్రామ పంచాయతీ భవన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



డిండి జులై 16, నిజంచెపుతాం :డిండి (గుండ్లపల్లి)లి మండలంలోని సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మరియు సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, తవుక్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ గోదాంను ప్రారంభించారు,తవుక్లాపూర్ కొత్త తండా, పడమటి తండా, కళ్యా తండా గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు.మరియు చెర్కుపల్లి ప్రకాష్ నగర్ లో సీసీ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామన్నారు.మొదటి విడతలో ఇండ్లు లేని నిరుపేదులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని, తదుపరి దశలవారీగా అందరికీ ఇండ్లు కల్పిస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని, ఎవరికైనా అనర్హులకు ఇండ్లు మంజూరైనట్టు అనుమానం ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు.రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నలకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నా ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అని అన్నారు.రైతాంగం సంతోషంగా ఉన్నప్పుడే రాష్ట్రము సుభిక్షంగా ఉంటుందని అన్నారు.ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని అన్నారు.ఎదుల రిజర్వాయర్ ద్వారా డిండి రిజర్వాయర్ కి సాగునీరు తీసుకోవచ్చి ప్రతి సెంటు గుంటకు సాగు నీరు అందిస్తా.గ్రామాలలో గుంతలు పడిన రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించామని అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా లోపాలు లేకుండా పనులను అధికారులు పరిశీలిస్తారని చెప్పారు. ఇంకా కావాల్సిన రోడ్లను అధికారులతో సర్వే చేయించి, అవసరమైన కాలనీల్లో వెంటనే సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని చెప్పారు.అనంతరం డిండి మండలంలోని సింగరాజు పల్లి, పడమటి తండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,యన్ యస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదిన వేడుకలు

మునుగోడు జులై 16 (నిజం న్యూస్): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తనయుడు సుశి ఇన్ఫ్రా %ఠ% మైనింగ్ లిమిటెడ్ కంపెనీ ఎండి కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదినం సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ స్థూపం వద్ద కేక్ కట్ చేసి,బాణసంచా పేల్చి జన్మదిన వేడుకలు నిర్వహించిన కోమటిరెడ్డి అభిమానులు,స్థానిక యువజన కాంగ్రెస్,మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...



# పసునూరు మోడల్ స్కూల్ లో విద్యార్థులకు క్రీడా దుస్తులు బహుకరించిన అధ్యాపకుడు

**- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు**

నాగారం జులై 16.నిజం చెపుతాంనాగారం మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో కాటమల్ల సోమ సుందర్ పిజిటి తెలుగు అధ్యాపకులు బుధవారం విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు దాదాపు పదివేల రూపాయల విలువచేసే స్పోర్ట్స్ డ్రెస్సెస్ ను బహుకరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ ఇలాంటి దాతృ హృదయం కలిగిన ఉపాధ్యాయులు ఉ ఒడటం సంతోషకరం అన్నారు. అధ్యాపకులు సోమ సుందర్ ను పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు



# మృతుడి కుటుంబానికి జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ఆర్థిక సాయం



రాజాపేట,జూలై 16(నిజం చెపుతాం)మండలంలోని జాల గ్రామానికి చెందిన ఎండి ఇస్మాయిల్ ఐదీవల మృతి చెందాడు.బుధవారం విషయం తెలుసుకున్న జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొన్యాల మల్లారెడ్డి,కొన్యాల పరమేశ్వర్ రెడ్డి,గుర్రాల బాల కనకయ్య,బీకాం సింగ్,కొన్యాల నరసింహారెడ్డి,కొల్లూరి మల్లయ్య, కొల్లూరు రాములు, గుర్రాల సాయి మల్లయ్య,మొగిలి చంద్రయ్య, కొల్లూరి నరేష్,గుర్రాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్‌లు,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**- స్కాలర్షిప్ లు రాక అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు**
**- ఫీజులతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలి**
**- చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి-**
**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు**

చౌటుప్పల్,జులై16 (నిజం చెపుతాం):విద్యారంగంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని,పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని స్కాలర్షిప్ లతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలని, చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హామీని నెరవేర్చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు.. బుధవారం రోజున చౌటుప్పల్ పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాలలో స్వాగత సభలు నిర్వహించి,కళాశాల కమిటీ వేశారు.అనంతరం విద్యార్థులతోటి సమస్యలు తెలుసుకుంటూ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కారానికై విద్యా రంగంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని,తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్లో ఉన్న 8150 కోట్ల పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని,విద్యార్థుల నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు.అయినా ప్రభుత్వం స్పందించడం లేదు.కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్‌పోరిత్థకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్ఠమైన పథకంగా రూపొందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది.ప్రస్తుతం రాష్ట్రంలో బదుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్లాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కొన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్ళ చేస్తున్నారు,అదేవిధంగా చౌటుప్పల్లో ప్రభుత్వం కళాశాల ఎన్నికల హామీగానే మిగిలిపోయింది,ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ప్రవేట్ వైపు చూస్తున్నారని,చదువుకు దూరమైతున్నారని హైదరాబాద్ అతి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ కి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి,డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోతే స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్,మండల ఉపాధ్యక్షులు వరుణ్,మండల కమిటీ సభ్యులు కిషోర్,సుజన,నూతన కళాశాల కమిటీ అధ్యక్షులుగా కార్యదర్శులుగా మాధురి,సుజన,శ్రీవాణి,కృష్ణ నూతన బాయ్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పవన్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.







# పశు వైద్యశాలలోని సమస్యలు పరిష్కరించాలి

**- పల్లె వెంకటరెడ్డి సిపిఎం పట్టణ కార్యదర్శి**

హుజూర్ నగర్ జూలై 16 నిజం చెపుతాం న్యూస్పట్నంలోని పశు వైద్యశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం వైద్యశాల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం పశువైద్యాధికారి శ్యామ్ సుందర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో రోజురోజుకీ పశు సంపద పెరుగుతుందని, గొర్లు, మేకలు వందలాదిగా ఉన్నాయని, పెంపుడు జంతువులు సైతం ఎక్కువగా ఉన్నాయన్నారు. మూగజీవాలైన వీటన్నింటికీ వివిధ రకాల జబ్బులు సంభవిస్తుంటే వైద్యశాలకు వెళ్తే రెగ్యులర్ డాక్టర్ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు ఇద్దరు డాక్టర్లు ముగ్గురుకి పైన కాంపౌండర్లు ఉండాల్సిన ఈవైద్యశాలలో ఈ ప్రాంతంలో ఏ డాక్టర్ ఖాళీగా ఉంటే ఆ డాక్టర్ని తాత్కాలికంగా ఏరోజుకారోజు పంపుతున్నారన్నారు. మూగజీవాలకు మందులు సైతం లేవని ప్రతి చిన్నమందును బయటకు రాస్తున్నారని, బయట కొనుక్కోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఈవిషయమై వైద్యాధికారి మందుల కొరత, డాక్టర్ల కొరత విషయంలో పై అధికారులకు తెలియజేస్తానని హామీ



ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం వెంకటనారాయణ, రైతు సంఘం పట్టణ కార్యదర్శి రేపాకుల మురళి, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మకొమ్మయోన, చిన్నం వీరమల్లు, పట్టణ కమిటీ సభ్యులు రేపాకుల వీరస్వామి, శీలం వెంకన్న, చింతకాయల మల్లయ్య, శీలం సాంబయ్య, చిక్కుల లింగయ్య, యల్లావుల లింగయ్య, చక్రాల అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 10 వార్డ్ కౌన్సిల్ పరిధిలో మున్సిపాలిటీ వందరోజుల ప్రణాళిక కార్యక్రమం...

**- కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, జులై 16/ నిజం చెపుతాం న్యూస్: 45వ రోజు ప్రోగ్రాం లో భాగంగా తేది: 16.07.2025 బుధవారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 10వ వార్డులోని చింతల బజార్ ఏరియా యందు డెంగ్యూ %డ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించటం జరిగినది. మురుగు కాల్వలు పూడికలు తీయించటం జరిగినది. పట్టణ . 10వ వార్డులోని చింతల బజార్ ఏరియా యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కానీ ఇండ్లను గుర్తించుటకు పట్టణ పరిధిలో మురుగు కాల్వల వెంట గడ్డి పెరుగకుండా గడ్డి మందు దోమలు పెరుగకుండా దోమల మందు స్ప్రే చేయించటం జరిగినది. మున్సిపల్ కమిషనర్ శ్రీ యడవెల్లి అశోక్ రెడ్డి



కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా, ఆర్. పి లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి

**- దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి నియామకం.**

నేరేడుచర్ల, జులై 16(నిజం చెపుతాం న్యూస్):జాతీయ మానవ హక్కుల కమిటీ. జాతీయ చైర్మన్ డాక్టర్ మహ్మద్ యాసిన్హాహారాష్ట్ర చైర్మన్ శ్రీ బద్దిబడిగ శ్రీనివాస్ రెడ్డిహాహాఆదేశానుసారం 15/6 /2025 మంగళవారం నాడు సాయంత్రం సమావేశంలో నల్గొండ జిల్లా చైర్మన్



వట్టికూట్టి లక్ష్మణ్ గౌడ్హాహాధ్వర్యంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొంతి రెడ్డి వెంకట్ రమణారెడ్డి నేరేడుచర్ల వాసినిహాహానియమించడం జరిగింది. వారికి ఇచ్చిన బాధ్యతను సంస్థ విధివిధానాల ప్రకారం సద్వినియోగం చేసుకుంటారని కోరుకుంటున్నాం. నల్గొండ జిల్లా చైర్మన్ లక్ష్మణ్ గౌడ్ తో నూతన ప్రధాన కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి కొన్ని బాధ్యతలను సంస్థ కోసం బాధ్యత గా పనిచేస్తాననిహాహావెంకటరమణారెడ్డిహాహాప్పడం జరిగింది.

# మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే, చూస్తూ ఊరుకోము

**- వెన్నపూసల సీతారాములు**

పాలేరు, జూలై 16 ( నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, మన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ, ఈ సందర్భంగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ, పది మంది మేలు కోసం తపించే వ్యక్తి పొంగుగులేటి శ్రీనివాసరెడ్డి అని, వారిని ఉద్దేశించి పనికిరాని వ్యాఖ్యలను చేసిన జగదీశ్ రెడ్డి పై మండిపడ్డారు. ప్రభుత్వం నుంచి వందల కోట్ల రూపాయలు నిధులతో పాలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఆయన కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్న మహోన్నత మైన వ్యక్తి శ్రీనివాసరెడ్డి అని ఆయన కొనియాడారు. పొంగులేటి శ్రీనన్నా నియోజకవర్గంను అభివృద్ధి పథంలో మందుకు తీసుకోని వెళుతుంటే ఆయన ఎదుగుదల చూసి ఓర్వలేక ఆయనపై ఇష్టం వచ్చినట్లు



మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రజలకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంచితనం గురించి తెలుసని మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాష్ట్ర ప్రజలనుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మరోసారి జగదీష్ రెడ్డిని ఆయన హెచ్చరించారు.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డులోని సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

సోమాజిగూడ, జులై 16(నిజం చెప్తాం): భవన నిర్మాణ సంక్షేమ బోర్డు అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 లక్షల భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలు పరిష్కరించాలని %చీఎ=జ% స్టేట్ కమిటీ సభ్యులు ద్యాగటి హరీష్, బత్తుల రాజశేఖర్ ఆధ్వర్యంలో పలు జిల్లాల కార్మికులు, కార్మిక సంఘ నాయకులు కలిసి కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి రాష్ట్ర సచివాలయం లో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో జరగల్సిన కార్మికుల క్లయిమ్ ప్రక్రియ హైదరాబాద్ లో జరగడం వల్ల తీవ్ర జాప్యం జరుగుతుంది అని అన్నారు. కొందరు బోర్డులో విధులు నిర్వహించే అధికారులు అనాలోచిత / స్వార్ధ పూరిత నిర్ణయాలతో కార్మికుల సంక్షేమ నిధులు పక్కదారి పడుతున్నాయని దీని వల్ల సంక్షేమ పథకాలు సరిగా అందడం లేదని వినతి లో పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 లక్షల భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బి.ఓ.సి కమిటీ సభ్యులు గణేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా సి.ఐ.టీ.యు



అధ్యక్షులు ఎలారెడ్డి, పలు సంఘాల కార్మిక నాయకులు రాజు, శ్రీధర్, జనగామ జిల్లా నుండి ఏ.ఐ.టీ.యు.సి నాయకులు స్వామి, సంగారెడ్డి జిల్లా నుండి మొగులయ్య, కరీంనగర్ నుండి బూట్ల సంపత్, బత్తుల సంపత్, విలాసాగరం పృథ్వీ తో పాటు 50 మంది కి పైగా వివిధ జిల్లాల నుండి వచ్చిన కార్మికులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పై జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించిన రాజకీయ ప్రముఖులు

పాలేరు, జూలై 16 (నిజం చెపుతాం న్యూస్ ) మన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ, మారగాని అంజయ్య,లు కలిసి ముక్తకంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మంత్రిపై జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా దురదృష్టకరమని, బాధాకరమని, వారు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, మన తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలనలో మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న సమయంలో వారి సహాయ సహకారాలతో మన ప్రియతమ నాయకుడు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కొన్ని వందల కోట్ల రూపాయలు బడ్జెట్ ను ప్రవేశపెట్టి నియోజకవర్గ స్థాయిలో గృహ నివాసం లేని పేదవాడు ఒక్కరు కూడా ఉండకూడదని, ఇందిరమ్మ ఇళ్ళ గృహ నిర్మాణ మహత్తర పథకాన్ని ప్రవేశపెట్టి, నియోజకవర్గ స్థాయిలో మొదటి



విడుత గా 3500 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి, వేగ మేఘాల మీద ఇండ్ల నిర్మాణం చేపడుతున్న తరుణంలో మన మంత్రిపై ఇలాంటి అనుచితమైన వ్యాఖ్యలు చేయడం జగదీశ్వర్ రెడ్డి కి తగదని, మరోసారి ఆయనను హెచ్చరిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర ప్రజల నుండి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారిని హెచ్చరించారు.

# ఖబర్దార్.. ఖబర్దార్.. జగదీశ్ రెడ్డి.. కబడ్దార్

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు**

పాలేరు, జూలై 16 ( నిజం చెపుతాం న్యూస్ )రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఎదులాపురం మున్సిపాలిటీలో జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ, ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జగదీష్ రెడ్డి తక్షణమే మంత్రి కి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వివిధ హోదాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చెన్నారం మాజీ సర్పంచ్ మానుకొండ శ్రీనివాసరావు, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎడవల్లి సైదులు, మరియు పలువురు నాయకులు మాట్లాడుతూ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎదుగుదల చూసి ఓర్వలేక చేస్తున్న జగదీశ్ రెడ్డి ఖబర్దార్. పొంగులేటి చరిష్మా ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు, నిత్యం ప్రజలతో మమేకమయ్యే మంత్రిపై నిందలు వేస్తారా, మరోసారి ఇలాంటి వ్యాఖ్యలను చేస్తే ఊరుకునిది లేదని భవిష్యత్తులో రాష్ట్ర ప్రజల నుండి తీవ్ర ప్రణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మరోసారి జగదీశ్ రెడ్డిని హెచ్చరించారు.

# జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు





పాలేరు, జూలై 16 ( నిజం చెపుతాం న్యూస్ )16-07-2025 బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సూర్యాపేట ఎం ఎల్ ఎ జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం పెద్ద ఎత్తున ఎదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేల మంది మేలు కోరే మంచి మనసున్న పొంగులేటి శ్రీనన్న పై జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఇంకోసారి చేస్తే సహించేది లేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శ్రీనన్న అంచలంచెలుగా ఎదుగుతున్నది చూసి ఓర్వలేకనే దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారని దుయ్యబట్టారు. శ్రీనన్న చరిష్మా ఏంటో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. నిత్యం ప్రజలతో మమేకమయ్యే శ్రీనన్న పై నిందలు వేయడం హేయమైన చర్య అని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడకపోతే జగిదీశ్వర్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని సురేష్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షురాలు హారిక నాయుడు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ధారావత్ రామ్మూర్తి నాయక్, కందుకూరు వెంకట నారాయణ, అంబటి సుబ్బారావు, తమ్మినేని నవీన్, అజ్మీరా అశోక్ నాయక్, బానోత్ కిషోర్ నాయక్, వెంపటి రవి, పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ఎ ఎం సి డైరెక్టర్లు, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలకు ముస్తాబైన మధిర

**- సిపిఐ జిల్లా మహాసభలకు ఏర్పాట్ల పూర్తి**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు**

మధిర :జూలై 16,నిజం చెపుతాం: ఈనెల 19,20 తేదీల్లో మధిర పట్టణం రెడ్డి గార్డెన్ లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఖమ్మం జిల్లా 23వ జిల్లా మహాసభలకు మధిర పట్టణం ముస్తాబైంది. పార్టీ జిల్లా మహాసభల్లో భాగంగా సభను జయప్రదం చేయాలని బుధవారం పార్టీ శ్రేణులు మధిర పరిధిలోని ఆత్కూరు రింగ్ సర్కిల్ ఏరియా నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలతో నగరాన్ని ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ, జిల్లా మహాసభలకు సంబంధించి గత వారం రోజులుగా పార్టీ కార్యకర్తలతో కలిసి ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. దేశ ప్రజల



సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం వందేళ్లుగా సుదీర్ఘమైన పోరాటాలను నడిపించిన సీపీఐ వందేళ్ళ స్ఫూర్తితో ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయడం కోసం పార్టీ శ్రేణులు సన్నద్ధమయ్యారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్లు మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా నాయకులు ఎంఎ రహీం, తలారి రమేష్, జల్లా బ్రహ్మం, అన్నవరపు సత్యనారాయణ, రంగు నాగ కృష్ణ, కొండూరి నాగేశ్వరరావు, మల్లారం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో అంగరంగ వైభవంగా శాకాంబరీ ఉత్సవం..

**-కన్నుల పండుగలా వేడుక వందలాది భక్తుల సందర్శన..**

శేరిలింగంపల్లి,జులై 16 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మియాపూర్ బస్ బాడీ వద్ద గల శ్రీ కనకదుర్గా కాళీమాతా ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్ ఆధ్వర్యంలో కనక దుర్గా కాళీ మాతా ఆలయ కమిటీ అధ్యక్షులు బండారు వినయ్ రాజ్ ముదిరాజ్, బండారు మోహన్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ లు బి.ఎస్.ఎన్ సాయి యాదవ్, శ్రావణ్ నాయుడు ఉపాధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్ తదితరుల ఆధ్వర్యంలో అమ్మవారిని శాకాంబరీ రూప అలంకరణ కోసం శాఖాహార కూరకాయలు, ఫలాలతో తో మాలలు గా తయారు చేసి భక్త మహాశయులు, మహిళలు కృషి చేసి వారి సహకారం తో అమ్మ వారిని అలంకరించి ఘనంగా శాకాంబరీ ఉత్సవం నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా అమ్మ వారి శాకాంబరీ ఉత్సవం ను అంగరంగా వైభవం గా కన్నుల పండుగ ల నూతన ఆలయ కమిటి సభ్యులు భక్తి శ్రద్ధలతో అమ్మ వారి కి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బండారు మోహన్ ముదిరాజ్, బిజెపి మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, చందు, పట్టాభిరామ్, శ్రీకాంత్, సురేష్, వంశీ , నవీన్, సాయి,



అనోక్, ఇంద్రనీల్, మనోజ్, నాని పంతులు తదితరులతో పాటుగా పెద్ద ఎత్తున భక్త మహాశయులు పాల్గొన్నారు. ఆలయం లో అమ్మ వారిని దర్శించిన భక్త మహాశయులకి కోరిన కోర్కెలు నెరవేరి నిత్యం అమ్మ ఆశీర్వాదములు ఉంటాయని అలాగే గురువారం రోజున చండీ హోమం నిర్వహించబడుతుందని కావున భక్తులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో హాజరై అమ్మ వారి కృపా కటాక్షముల కి పాత్రులు కాగలరని శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్, నాని పంతులు, శ్రావణ్ నాయుడు లు ఈ సందర్భంగా తెలియజేశారు.

# ర్యాగింగ్‌కి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు

**- సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 16 (నిజం చెపుతాం) బుధవారం నిర్మల్ జిల్లా ఎస్పీజానకీ షర్మిల ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా చించొలి (బి ) గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బిసి సంక్షేమ బాలుర డిగ్రీ కాలేజీ లో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా సారంగాపూర్. ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ కొత్తగా కాలేజీ లో చేరే విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని, విద్యార్థుల పై తోటి ఉన్నత తరగతి విద్యార్థులు మానసిక, శారీరక ఒత్తిడి కలుగచేయరాదని చెప్పడం జరిగింది.. ర్యాగింగ్ కి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని, కళాశాల నుండి సస్పెండ్ అవుతారని మరియు ఇట్టి విషయంలో కాలేజీలు, విద్యా సంస్థలు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది..ప్రతి కాలేజీ లో అంటీ ర్యాగింగ్ సెల్ ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది. ర్యాగింగ్ అనేది విద్యార్థుల జీవన విధానాన్ని దెబ్బతీస్తుందని, ఎవరైనా ర్యాగింగ్ కి పాల్పడితే



డయల్100 ద్వారా పోలీస్ కి సమాచారం అందించాలని కోరడమైనది.ఈ కార్యక్రమం లో సారంగాపూర్ పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ సింగ్, కానిస్టేబుల్ వినోద్, మరియు కళాశాల ప్రిన్సిపాల్ బట్టు విజయ్, ఇతర ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు..

# “ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..”

– షేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్ జూలై 16 బుధవారం( నిజం చెపుతాం న్యూస్ )గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారు,గౌరవ మంత్రులు పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ గారు..ఈరోజు హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ థీమ్ పార్కును డిప్యూటీ కమిషనర్ శ్రీమతి శశిరేఖ గారు,స్థానిక నాయకులతో కలసి పార్క్ అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించి,పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ గారు..శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామని,అధికారుల సమన్వయంతో,పార్కులు,రోడ్లు,డ్రైనేజీలు,నీటి సరఫరా వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే తమ కర్తవ్యమని,ప్రతి ఒక్క



పౌరుడు మెరుగైన జీవన ప్రమాణాలను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని,ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు..ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు మిరియాల రాఘవరావు,కట్ల శేఖర్ రెడ్డి,మిరియాల ప్రీతం,శ్రీనివాస్,రాజేశ్వర గౌడ్,ప్రభాకర్,శంకర్,కిషోర్,మోసిన్,రవి,ప్రసాద్,హెల్త్ ఆఫీసర్ రవి,కిరణ్,శ్రీనువాస్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

# టీచర్ల కై కదలిన విద్యార్థులు





**- తమ ఉపాధ్యాయులను తిరిగి పాఠశాలకు కేటాయించాలని నిరసన**
**- పాఠశాలకు తాళం వేసి నిరసన తెలిపిన విద్యార్థులు గ్రామస్తులు**

తలమడుగు జులై 16( నిజం చెపుతాం ప్రతినిధి ): ఉపాధ్యాయులు సర్దుబాటు లో భాగంగా తమ ఉపాధ్యాయులు పాఠశాల నుండి వెళ్లి పోవడం వల్ల విద్యార్థుల కు విద్య బోధన సరిగ్గా అందకుండా పోతుంది అని అందువల్ల తక్షణమే పాఠశాల నుండి వెళ్లిన ఉపాధ్యాయులను తిరిగి తమ పాఠశాలకే కేటాయించాలని లేని పక్షం లో పాఠశాల ముందు ధర్నాను కొనసాగించడం జరుగుతుంది అని గ్రామస్తులు విద్యార్థుల తల్లితండ్రులు తెలిపారు కాజ్జర్ల గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సర్దుబాటు ను వ్యతిరేకిస్తూ బుధవారం పాఠశాలకు తాళం వేసి పాఠశాల ఎదుట విద్యార్థులు గ్రామస్తులు ధర్నా చేశారు గతం లో తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలకు పంపే వాళ్ళమని కానీ ప్రభుత్వ పాఠశాల లోని వసతులు ఉపాధ్యాయుల బోధన గురుకులాల్లో వచ్చిన ఫలితాలను చూసి ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగిందని కానీ తీరా చుస్తే ఈ సర్దుబాటు వల్ల ఉపాధ్యాయులు పాఠశాల నుండి వెళ్లిపోవడం విద్యార్థుల సంఖ్యకు తగినట్లు ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల తమ పిల్లలకు సరైన విద్య బోధన అందకుండా పోతుంది అందువల్ల గతం లో బోధన చేసిన తమ ఉపాధ్యాయులను తిరిగి యధావిధిగా తమ పాఠశాల లోనే కొనసాగించాలని వారు కోరారు తమ విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులను త్వరిత గతిన పాఠశాలకు కేటాయించాలని బారస నియోజకవర్గ ప్రతినిధి మెట్టె కిరణ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు దేవారెడ్డి అగ్గిమల్ల గంగన్న రాములు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం నశించాలి..

**- పత్తి పంటకు నష్టపరిహారం.. చెల్లించాలి..**
**- దేవరపల్లి లో.. రహదారిపై ధర్నా..**

చర్ల జూలై 16( నిజం చెపుతాం) ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం నశించాలంటూ. పత్తి పంటకు నష్టపరిహారం చెల్లించాలని పోడు సాగు రైతులు దేవరపల్లి లో ప్రధాన రహదారిపై భటాయించి ధర్నా నిర్వహించారు దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి ఈ సందర్భంగా పోడు రైతులు మాట్లాడుతూ 2005 సంవత్సరంలో మూడు సాగు చేసుకుని ఇప్పటికీ 40 సంవత్సరంలో గడిచిందని తెలిపారు సాగు భూమిలో పత్తి సాగు చేసుకున్నామని ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా పత్తి పంటను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టామని ఆవేదన వ్యక్తం చేశారు సుమారు 1 60 ఎకరాల్లో 160 మందికి ఒక్కొక్కరికి ఎకరం చొప్పున పత్తి సాగు చేశామన్నారు. పంటకు ఫారెస్ట్ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు.



ఈ కార్యక్రమంలో పోడు సాగు రైతులు తెల్లం పెంటమ్మ. తెల్లం కాంతమ్మ తెల్లం కమల. తెల్లం శ్యామల వెంకటమ్మ తెల్లం సోమయ్య బుచ్చయ్య పూనెం ప్రసాద్.తెల్లం రామకృష్ణ. పోడు రైతులు పాల్గొన్నారు.

# ఆవిష్కరణలకు అటల్ టింకల్ ల్యాబ్ విద్యార్థులకు ఉపయోగపడాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 16 (నిజం చెపుతాం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దిరిపాడులో అటల్ టింకల్ ల్యాబ్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థులలో సృజనాత్మక ఆవిష్కరణ అటల్ టింకల్ ల్యాబ్లు చాలా దోహత పడాలని జిల్లాలో రెండు కేంద్రాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు మరికల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదిరిపాడు కేంద్రాలలో 2 రోజుల శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఈ కేంద్రాలలో పీఎం శ్రీ పాఠశాలల నుండి ప్రతి పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమానికి హాజరైనారు ఈ శిక్షణ కార్యక్రమం 16-07-2025 నుండి 17-07-2025 రెండు రోజులు ఉంటుందని తెలియజేశారు 2 రోజుల శిక్షణ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణప్ప అధ్యక్షతన బుధవారము శిక్షణ కార్యక్రమం ప్రారంభించి మాట్లాడుతూ శిక్షణ పొందినటువంటి ఉపాధ్యాయులు



విద్యార్థులకు ప్రయోగాలు చేయించి వారికి ఉపయోగపడేటట్లు ఉండాలని తెలియజేశారు ఈ యొక్క శిక్ష కార్యక్రమంలో9పాఠశాల నుండి 27 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలోఆ టీ ఎల్ డిస్టిక్ కోఆర్డినేటర్ అరుణ్ శ్రీనివాస్ పురుషోత్తం వివేక్ పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పై జరుగుతున్న అవినీతిని అరికట్టాలి

**- అడిషినల్ కలెక్టర్ శ్యామల దేవికి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజర్**



బోథ్ నియోజకవర్గం ప్రతినిధి ( నిజం చెపుతాం న్యూస్ ) : నూతన రేషన్ కార్డుల జారీలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు మజర్ అన్నారు బుధవారం ఆదిలాబాద్ అడిషినల్ కలెక్టర్ శ్యామల దేవి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మజర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఫిబ్రవరిలో మీసేవ ద్వారా రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్న డీసీయస్ వో లో పెండింగ్ ఉంటుందని అన్నారు అమాయకమైన లబ్దిదారుల దగ్గర నుండి కొంత మంది మధ్యవర్తుల ద్వారా 500 నుండి 5000 రూపాయల వరకు వసూళ్లకు కొందరు పాల్పడుతున్నట్టు లబ్ధిదారులు తమకు తెలియజేస్తున్నారని ఇలాంటి అవినీతికి పాల్పడుతున్న వారిని అరికట్టి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు నెలల పాటు డీసీయస్ వో లో పెండింగ్ లో ఉన్నాయని ఈ విషయం డీయస్ వో వాజిద్ అలీని ప్రశ్నించగా దురుసుగా సమాధానం ఇవ్వడంపై అడిషినల్ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేసి డి యస్ వో మాట్లాడే పద్ధతిని మార్చుకోవలన్నారు అన్ని అర్హత లు ఉన్న లబ్దిదారులకు రేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ మండల యువజన సంఘం అధ్యక్షుడు దుబ్బుల చంద్రశేఖర్ ప్రభాకర్ సాయి రామ్ తదితరులు ఉన్నారు.

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బుచ్చిరెడ్డి ఎన్నిక

**- బుచ్చి రెడ్డి ఎన్నిక పట్ల హర్షం...**

డిండి జులై 16, నిజంచెపుతాం :భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)నల్లగొండ జిల్లా 23వ, మహాసభలు మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్లో జరిగాయి.ఈ మహాసభలో డిండి మండలంలోని రహమంతాపూర్ గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి ని జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన తూం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ ప్రజల పక్షాన సమస్యల పరిష్కారం కోసం పాలక ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించెందుకు క్యాడర్ ను సిద్ధం చేస్తూ పార్టీ ఇచ్చే పిలుపులో భాగంగా కార్యక్రమాలను ద్విగ్విజయం చేయనున్నట్లు బుచ్చిరెడ్డి తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా తూం బుచ్చిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల సిపిఐ డిండి మండల పార్టీ నాయకులు,ప్రజా సంఘాలు,



కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తంచేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఉప్పల్ (కారిడార్) పై ఓవర్ ను పరిశీలించిన రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**
**- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 16 (నిజం చెబుతాం)ఉప్పల్ ఫ్లైఓవర్ పై ప్రత్యేక శ్రద్ధ నిర్వహిస్తున్నామని,ఆర్థిక వనరులతో ఫ్లైఓవర్ నిర్మాణంలో గత ప్రభుత్వంలో ఆలస్యం చేసింది.తమ ప్రభుత్వ హయాంలో శరవేగంగా ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ హైవేపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఫ్లైఓవర్ పనులు ఆర్థిక వణరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఫ్లైఓవర్ పై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ ఘట్కారితో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి త్వరిత గతిన పనులు పూర్తి చేస్తామన్నారు. నగరంలో పివి ఎక్స్ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్న ఫ్లై ఓవర్ ఉప్పల్ ఫ్లైఓవర్ అన్నారు. వచ్చే దసరా నాటికి ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు.

# రామంతాపూర్ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి రూ.40 లక్షల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం





**- సహకరించిన మందుముల పరమేశ్వర్‌రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 16 (నిజం చెబుతా%శ%) రాష్ట్ర ప్రభుత్వం రామంతాపూర్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఏకంగా రూ.40 లక్షల నిధులను మంజూరు చేసింది. అందుకు సంబంధించిన ఆలయాల పునర్నిర్మాణం/పునరుద్ధరణకు నిధులతో పాటు పరిపాలన అనుమతులు సైతం మంజూరు అయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆలయ నిర్మాణ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లారు. వారిద్దరి ఆమోదంతో ఆలయానికి రూ.40 లక్షల నిధులను రాబట్టారు. రామంతాపూర్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణం/పునరుద్ధరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు పత్రాన్ని పరమేశ్వర్‌రెడ్డి ఆలయ నిర్వాహకులకు అందచేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి కొండా సురేఖకు, మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రామంతాపూర్ మల్లికార్జున స్వామి ఆలయ ఈఓ సురేందర్ ,దేవాలయ ఛైర్మెన్ నామ్ రాజీ రెడ్డి,దేవాలయ ప్రధాన అర్చకులు శేఖర్ బాబు శర్మ,సతీష్ గౌడ్, జంగయ్య,శోభ,లింగంపల్లి రామకృష్ణ ,యాదగిరి బాబు రావు,పాల్గొన్నారు

# 59 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**- అభివృద్ధిలో ముందున్న చిల్కానగర్ డివిజన్**
**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**
**- మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 16 (నిజం చెపుతాం)చిల్కానగర్ డివిజన్ లో వివిధ కాలనీ లో మరియు బస్తీలలో సుమారు 59 లక్ష రూపాయల అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో సుమారు 95 కోట్ల నిధులతో గత నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధి పనులు చేపట్టామని ఇంకా చేయవలసిన పనులు ఉన్నాయని వాటిని కూడా దశలవారీగా పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి డివిజన్ ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కొన్ని కాలనీలలో బస్తీలలో సివరేజ్ కొత్త లైన్లు వేయాల్సిన అవసరం ఉన్నదని దానివల్ల కొన్ని సీసీ రోడ్ల పనులు జాప్యం అవుతున్నాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కి నిధుల విషయంలో పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని వారికి చిలికానగర్ డివిజన్ ప్రజల తరఫున మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మిగతా కాలనీలలో మరియు బస్తీలలో పెండింగ్లో ఉన్న అన్ని పనులను దశలవారీగా పూర్తి చేస్తామని అన్నారు బుధవారం బుధవారం శంకుస్థాపన చేసిన సిసి రోడ్ల స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ కాలనీల వివరాలు . బీరప్ప గడ్డ, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, బ్యాంక్ కాలనీ న్యూ రామ్ నగర్ కాలనీ , కుమ్మరి కుంట కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాధిక వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు,పలు కాలనీల బీరప్ప గడ్డ, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, బ్యాంక్ కాలనీ ,న్యూ రామ్ నగర్ కాలనీ , కుమ్మరి కుంట . అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖనిలో..వ్యాల్ల హరీష్ రెడ్డికి ఘనంగా..స్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు

రామగుండం జూలై 16 (నిజం న్యూస్) బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎన్నారై వ్యాళ్ల హరీష్ రెడ్డి మొదటిసారి గోదావరిఖని కి వచ్చిన సందర్భంగా..గోదావరిఖని స్థానిక చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు,వీహెచ్ ఆర్ ఫౌండేషన్ కార్యకర్తలు అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా స్థానిక చౌరస్తాలోని,మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో.. బిఆర్ఎస్ నాయకులు వీహెచ్ ఆర్ ఫౌండేషన్ కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో.. పాల్గొన్నారు.



# కాప్రా డివిజన్ అభివృద్ధికి భారీగా నిధుల మంజూరు





**- రూ.కోటి 33 లక్షలతో చేపట్టనున్న పనులు**
**- మందుముల పరమేశ్వర్‌రెడ్డి, స్వర్ణరాజ్ శివమణి కృషి ఫలితం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 16 (నిజం చెపుతాం) కాప్రా డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. డివిజన్‌లోని కాలనీలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఏకంగా రూ.కోటి 33 లక్షల నిధులను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మంజూరు చేయించారు. ఈ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. డివిజన్‌కు భారీగా నిధులను మంజూరు చేసినందుకు ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి, స్వర్ణరాజ్ సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాప్రా డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడ శ్మశానవాటికలో అభివృద్ధి, సౌకర్యాల కల్పనకు రూ.84 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో స్మశాన వాటికలో సమస్యలు తీరనున్నాయి. మరోవైపు డివిజన్‌లో కృష్ణానగర్, ఎల్లారెడ్డిగూడలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సైతం మరో రూ.49.50 లక్షలు మంజూరు అయ్యాయి. ఆయా కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను పరమేశ్వర్‌రెడ్డి, స్వర్ణరాజ్ అందచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతోనే నిధులు:పరమేశ్వర్‌రెడ్డిఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు భారీగా నిధులను రాబట్టి పనులను చేపడుతున్నట్టుగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. అత్యధికంగా నిధులు రావడంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులను రాబట్టేందుకు కృషి చేయనున్నట్టుగా తెలిపారు. కార్యక్రమంలో చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ,విఠల్ నాయక్,కాప్రా డివిజన్ అధ్యక్షులు కోబారి నాగశాషు, పూర్ణ యాదవ్, మల్లా రెడ్డి, నాగరాజు, శ్రీధర్ రెడ్డి, సత్తి రెడ్డి, అల్లం మల్లేష్, రాకేష్ యాదవ్,అల్లం లక్ష్మణ్, తండా జ్ఞానేశ్వర్ గౌడ్, మాధురి ధోమధర్ రెడ్డి, వర్ల రామ్ రెడ్డి,కోరమ శ్రీశైలం, అల్లాడి కుమార్ యాదవ్, ధుబాల నర్సింగ్, కావలి బాలయ్య, అశోక్, ఎల్లారెడ్డి గూడ గ్రామ వాసులు, కృష్ణానగర్ కాలనీ సభ్యులు ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలి...

**- విద్యా శాఖ మంత్రి ని వెంటనే కేటాయించాలి.**
**- విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి**
**- జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్**




భద్రాచలం జులై 16 (నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ఎప్పటికప్పుడు రీవ్యు చేసేందుకు రాష్ట్రంలో ముఖ్యమైన శాఖ కు నేటికీ విద్యా శాఖ మంత్రి ని కేటాయించపోవాడం సిగ్గుచేటునని హెద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ను బలోపేతం చేసేందుకు విద్యా రంగం పై సమీక్షించెందుకు విద్యా శాఖ కు మంత్రి ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అతి ముఖ్యమైన శాఖ లో విద్యా శాఖ ఒకటి అటువంటి విద్యా శాఖ కు మంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గాడి తప్పుతుందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యా శాఖ మంత్రి ని కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దూర ప్రాంతాల నుండి బస్సులో వచ్చే విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టిచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.విద్యారంగం లో నెలకొన్న విద్యా రంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో జిల్లా స్థాయి అధికారుల ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రంజిత్ సంతోష్ సతీష్ ప్రభాస్ ఉమా పద్మావతి శ్రీలక్ష్మి జస్మిక జ్ఞాతిక సుధారాణి సానియా తదితరులు పాల్గొన్నారు.

# పట్ట పగలు మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిపోయిన 11మంది మందుబాబులు...




గండిపేట్, జూలై 16 (నిజం చెపుతాం): పట్ట పగలు మద్యం సేవించి వాహనం నడుపుతున్న 11 మంది మందుబాబులు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిపోయిన సంఘటన కులుసుంపుర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కులుసుంపుర ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ అంజయ్య ఆధ్వర్యంలో మొగల్ కా నాల చౌరస్తా వద్ద బుధవారం మధ్యాహ్నం డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ లో 11 మంది మద్యం సేవించి అడ్డంగా మందుబాబులు దొరికిపోయారు. ఈ క్రమంలో వారిపై కేసులు కూడా నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అంజయ్య మాట్లాడుతూ ఇకనుంచి స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ను ఎప్పుడైనా, ఎక్కడైనా నిర్వహిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించిన మందుబాబులు వాహనాలు నడపడంతో ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మందుబాబులు మందు సేవించి వాహనాలు నడిపితే అవసరమనుకుంటే డ్రైవింగ్ లైసెన్స్ ను కూడా రద్దు చేస్తామని మందుబాబులకు హెచ్చరించారు.ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఎస్సైలు సాయి శ్రీనివాస్, హరిశ్వర్ రెడ్డి తో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యాల యాదిరెడ్డి మాట్లాడిన మాటలను మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం



ఆత్మకూర్(ఎం) జులై 16(నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ నాయకులు భాషబోయిన సత్యనారాయణ,మాల్ శంకర్ రెడ్డి సునీల్ రెడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ యాల యాదిరెడ్డి అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని కాంగ్రెస్ పార్టీ తో లబ్ధి చెంది కాంగ్రెస్ పార్టీని బదునం చేస్తూ చిన్నచిన్న సెటిల్మెంట్లకు అలవాటు పడి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ వివిధ పార్టీల నాయకుల వ్యక్తులతోటి సంబంధాలు ఏర్పాటు చేసుకొని సెటిల్మెంట్ల దందా తెర లేపిన వ్యక్తి యాల యాది రెడ్డి 2014 మరియు 2018 ఎమ్మెల్యే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయకుండా రెడ్డి మూసుకోలో బీసీకి ఓటు వేయకుండ రెడ్డి దగ్గర తాయిలాలు తీసుకొనిరెడ్లకు ఓటు వెయ్యాలని బీసీలకు ఓటు వేయొద్దని.అనిచెప్పిన వ్యక్తివి నీవు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు ఏనాడైనా పార్టీ సమావేశాలకు పార్టీ కార్యకలాపాలకు హాజరుకానటువంటి వ్యక్తివి నువ్వు మరొకసారి కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడిన విమర్శించిన తగిన గుణపాఠం.తప్పదని హెచ్చరిస్తున్నాం.నీ బతుక్కి. కాంగ్రెస్ పార్టీని సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే అర్హత హక్కు నీకున్నదా ఇప్పటికైనా నువ్వు తగ్గకపోతే దేహశుద్ధి తప్పదు యాల యాదిరెడ్డి ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాప్రాయపల్లి కూరెళ్ల రమేష్ పుల్లయిగూడెం సునీల్ రెడ్డి భాషబోయిన సత్యనారాయణ,మాల్ శంకర్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్వో కి వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు



జడ్చర్ల జూలై16, (నిజం చెపుతాం) బుధవారం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రకటించిన యాసంగి వరి పంటకు సన్న వడ్లకు బోనస్ క్వింటాలకు 500 రూపాయలు ఇస్తామని ప్రకటించి రైతులకు తీవ్రమైన అన్యాయం చేసింది. దొడ్డ రకం వడ్లు యాసంగిన వేసుకుంటే 35 నుంచి 40 బస్తాల వరకు పండించగలరు. సన్నవడ్లు వేసిన 20 నుంచి 25 బస్తాలు మాత్రమే దిగుబడి వస్తుంది. ప్రభుత్వం రైతులకు రెండు విధాలుగా నష్టం చేసింది. కావున రైతులకు ప్రకటించిన బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిచో రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముచ్చర్ల కృష్ణయ్య, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడ్ల బాలవర్ధన్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మండల ఇన్చార్జ్ సామల నర్సింహులు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్, మండల నాయకులు శివశంకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బూత్ అధ్యక్షులు శ్రీను మరియు రైతులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన ఏఐ – కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**- ముఖ్యఅతిథిగా హాజరైన విద్యా ప్రధాన అధికారి యోగిత రానా (ఐఏఎస్)**





.

జడ్చర్ల జులై 16 (నిజం చెపుతాం)భవిష్యత్ పౌరులకు సాంకేతిక పరిజ్ఞానం అవసరం %–%ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిగ్రామీణ విద్యారంగానికి టెక్నాలజీ శక్తినిచ్చే పథం %–% జడ్చర్లలో కొత్త కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్.జడ్చర్ల లోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఐ – కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా విద్యాప్రదాన అధికారి యోగితా రానా (ఐఏఎస్) శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి హాజరై, ల్యాబ్‌ను ప్రారంభించారు.అనంతరం భవిత (ప్రత్యేక అవసరాల గల పిల్లల వనల) కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న పిల్లల వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ :"ప్రపంచం వేగంగా డిజిటలైజేషన్ వైపు సాగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులూ ఈ పోటీ ప్రపంచంలో ముందంజ వేయాలంటే సాంకేతిక విద్య చాలా అవసరం. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మరియు కంప్యూటర్ శిక్షణల ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుంది. ప్రతి పాఠశాల సాంకేతిక అభివృద్ధికి వేదిక కావాలి", అన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఆషాడ మాసం బోనాల పండుగ నిర్వహించిన పెండ్యాల విమల

రామగుండం జులై 16, (నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా,అంతర్గాం మండలం మురుమూరు మోడల్ అంగన్వాడి కేంద్రంలో ఆషాడ మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని,గ్రామ కార్యదర్శి కమల ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా..టీచర్ పెండ్యాల విమల మాట్లాడుతూ...మా అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక కుల మతాలకు అతీతంగా పిల్లలు వారి తల్లుల మధ్య ప్రతి పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది.దీనిలో భాగంగానే ఆషాడ మాసం పర్వదినం సందర్భంగా ప్రీ స్కూల్ పిల్లలు వారి తల్లుల మధ్య అమ్మవారికి పసుపు కుంకుమ పూల మాలలు వేసి, అందంగా తయారు చేసి,నైవేద్యాలు చేసి బోనాలు ఎత్తుకొని ఆటపాటలతో బోనాలు ఎత్తుకొని,అమ్మవారిని ఎత్తుకొని ఊరేగింపుతో అంగరంగ వైభవంగా పండుగను నిర్వహించుకోవడం జరిగిందని టీచర్ పెండ్యాల విమల తెలిపారు.ఈ కార్యక్రమంలో టీచర్ పెండ్యాల విమల,గ్రామ కార్యదర్శి ఎస్ కమల,ఏఎన్ఎం అన్నపూర్ణ,కారోబార్ పీతాంబర్,ఆయా లక్ష్మి,కమిటీ సభ్యులు లాస్య,లావణ్య,కందుగుల సంతోషి, సంధ్య,ఆశ వర్కర్లు పుష్ప, జ్యోతి ,స్రవంతి,శిరీష, గర్భిణీలు,బాలింతలు, తల్లులు,ప్రీస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి






రామగుండం జూలై 16, (నిజం న్యూస్) ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావుమహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి మరో 10 మందికి ఉపాధి కల్పించాలి. మహిళల పేరు మీదే రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్ల జారీ..లాభసాటి పామాయిల్ పంట సాగు దిశగా రైతుల దృష్టి సారించాలి.పెద్దపల్లి పట్టణంలో పర్యటించి పెద్దపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గోన్న మంత్రి తుమ్మల.మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బుధవారం పెద్దపల్లి పట్టణంలో పర్యటించి గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దాసరి అనసూయ (సీతక్క), ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి.దివ్య,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ రాజ్ ఠాకూర్ లతో కలిసి, పెద్దపల్లి నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు,లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని అన్నారు. రాష్ట్రంలో మహిళలు భద్రాచలం,యాదాద్రి, వేములవాడ ఎక్కడికైనా ఉచితంగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా,సోలార్ విద్యుత్ ప్లాంట్,ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్,ధాన్యం కొనుగోలు,రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు.గత పాలకుల హయాంలో..నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు.కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూ.మహిళలకు వడ్డి లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.మొదటి సంవత్సరం 21 వేల 670 కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు అందించామని,5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డి లేని రుణాలు అందిస్తామని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల జమ చేశామని,రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు.గతంలో అందించిన మంచి కార్యక్రమాలను రెట్టింపు సహాయం ప్రస్తుతం అందిస్తున్నామని అన్నారు. పామాయిల్ పంట పెద్దపెల్లి జిల్లాలో విస్తారంగా పండించాలని, ఎకరానికి నాలుగు సంవత్సరాలలో 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు.మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలతో ఆదాయం లభిస్తుందని, పామాయిల్ పంటకు మార్కెట్ సమస్య, కోతుల బెడద, కార్మికుల సమస్య ఉండదని అన్నారు.25 వేల వరకు పామాయిల్ పంటకు ధర లభించేలా కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లిలో తిరుమాలయ కంపెనీ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తుందని అన్నారు. రాబోయే నెల రోజులలో సిద్దిపేటలో పెద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు.మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడం తో పాటు లోన్ బీమా,ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం,ఇందిరా శక్తి క్యాంటీన్,ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. మంథని కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో మహిళా సంఘాల ద్వారా,మెగా వాట్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.మహిళల ద్వారా రైతులు పండించిన పంటను మద్దతు ధరతో కొనుగోలు చేశామని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు పెద్దపల్లి పట్టణంలో వీ –హబ్ మంజూరు చేశామని, మరో నెల రోజుల్లో దీనిని ప్రారంభిస్తామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వంతో విధానపరమైన చర్చలు జరిపి గోదావరి,కృష్ణ నది జలాల్లో మన హక్కులు కాపాడేందుకు,వాటిని పూర్తి స్థాయిలో వినియోగించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంత్రి దాసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, అందుకున్న విజయం అందరికి పంచుద్దామనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాల దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు.దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని మంత్రి అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు.బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు.గత ఏడాది కంటే 2024–25 సంవత్సరంలో 6 వేల కోట్ల అధికంగా రుణాలు తీసుకున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు.ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు.మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా మహిళా సంఘాలకు కమిషన్ కింద లక్షల రూ.నుంచి కోటి రూపాయలు వరకు వచ్చిందని అన్నారు.67 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులు ఐక్యంగా ఉండాలని అన్నారు.మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు.మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో.. కూడా నేడు 4 మహిళ సభ్యులకు కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలో 4521మహిళా సంఘాలకు 4 కోట్ల 94 లక్షల రూపాయల వడ్డి లేని రుణాల క్రింద పంపిణీ చేస్తున్నామని అన్నారు.నేడు మహిళా సంఘాలతో బ్యాంకు లింకేజీ కింద 56 కోట్ల 50 లక్షల రూపాయలు,514 మహిళా సంఘాలకు స్త్రీ నిధి కింద 11 కోట్ల 75 లక్షల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పెద్దపల్లి ఎలిగేడు, జూలపల్లి,ఓదెల, సుల్తానాబాద్ మండల సమాఖ్యల ద్వారా, ఆర్టీసీ సంస్థకు ఏర్పాటు చేసిన అద్దె బస్సుల మొదటి నెల ఆదాయం 3 లక్షల 47 వేల 340 రూపాయలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.మహిళలే నేరుగా నేడు సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేస్తూ 10 మందికి ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేసిందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో .. అదనపు కలెక్టర్ లు పి.వేణు,జే.అరుణ శ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్, జెడ్పీ సిఈఓ నరేందర్, డిఆర్డిఓ ఎం. కాళిందిని,డిపిఓ వీర బుచ్చయ్య,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ,సంబంధిత అధికారులు,మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో సత్ఫలితాలు...

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జులై16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:వ్యవసాయ రంగంలో నానో యూరియాతో సత్రఫలితాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. బుదవారం మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలోని స్నేహ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ కేంద్రం లో వ్యవసాయ శాఖ, ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యం లో నానో యూరియా ప్లస్, నానో డీఏపీ పై ( డ్రోన్ తో పిచికారి చేసే )అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా నానో యూరియా ద్వారా పొలాల్లో వేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నదని అన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతోమొట్టమొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నారు. సత్వర ప్రయోజనం అందించే నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన కల్పించుటకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో సమావేశాలునిర్వహించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతు శిక్షణ కార్యక్రమాలు ప్రదర్శన నిర్వహించి నానయురియాను ఎలా ఉపయోగించాలి రైతులకు ప్రత్యక్షంగా చూపించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి, ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, పర్యావరణహితం కలుగుతుందన్నారు.లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. పంట సాగుకు ముందుకువచ్చే రైతులకు ప్రభుత్వ సబ్సిడీలతో పాటు, ఇతర అన్ని విధాల తోడ్పాటును అందిస్తామని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వి.సురేష్ కుమార్, ఇఫ్కో డిఎం విశాల్ షిండే, స్నేహ ఎఫ్ పి ఓ సి ఈ ఓ చాంద్ పాషా, ఎఫ్ పి ఓ డైరెక్టర్లు అశోక్, పోరికా ప్రమేలా, కవిత, ఎం పి డి ఓ హనుమంత్ రావు, , టిజివిబి బ్యాంక్ మేనేజర్, మండల వ్యవసాయ అధికారులు నల్లెల్లా శ్రీధర్, పరమేశ్వర్, ఏ ఈ ఓ రామ్‌చంద్రాపూర్ కావ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరా మహిళా శక్తి సంబరాలకు ఏర్పాట్లు పరిశీలించిన,ఎమ్మెల్యే

రామగుండం జూలై 16, (నిజం న్యూస్) ఇందిరా మహిళా శక్తి సంబరాలు 26 జూలై 2025న అంతర్గం మండలంలోని,ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఘనంగా జరగనున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు,మంత్రి ఉత్తమ్



కుమార్ రెడ్డి మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా..కార్యక్రమ స్థలాన్ని రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు



ఎం. ఎస్.రాజ్ ఠాగూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, పరిశీలించారు.ఏర్పాట్లపై సమీక్ష చేసి,కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు అందించారు.

# ఓసీపీ-3 లో మైసమ్మ తల్లి బోనాల జాతరలో..ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం జూలై 16, (నిజం న్యూస్) రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆర్ జి-2 పరిధిలోని ఓసీపీ-3 ప్రాజెక్టు ప్రాంతంలో ఉన్న కృషీ భవన్ వద్ద నిర్వహించిన శ్రీ దుర్గాదేవి మైసమ్మ తల్లి బోనాల జాతరలో ఉల్లాసంగా పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిండిన ఈ జాతరలో పాడిన డప్పు చప్పులు,శివసత్తుల కర్ర సమరాలు,పోతురాజుల విన్యాసాలు చూసేందుకు భక్తులు కదలివచ్చారు.ప్రతి మూమెంట్ అక్షరాలా చూడముచ్చటగా ఉ ండటంతో పాటు, ఆధ్యాత్మిక వేడుకగా మారింది.ఈ సందర్భంగా..భక్తులు తమ తమ బోనాలు సమర్పించి మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.జాతర పూర్తిగా ప్రజల నమ్మకాలను, సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా సాగింది.కార్యక్రమంలో పెద్ద ఎత్తున సింగరేణి సంస్థకు చెందిన కార్మికులు,అధికారులు హాజరయ్యారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా విశేషంగా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఇలాంటి పల్లె సంస్కృతిని ప్రతిబింబించే ఉత్సవాల్లో పాల్గొనడం అనేది సమాజానికి మన సంబంధాన్ని మరింత బలపరచే సందర్భమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.భక్తి, భద్రత,మరియు ఆనందానికి ఊపిరాడేలా ఈ జాతర సాగిందని,ప్రజలతో కలిసి ఇలాంటి పవిత్ర కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

# పాము అని భయపడకండి స్నేక్ క్యాచర్ సదాశివయ్య



జడ్చర్ల జులై 16 (నిజం చెపుతాం ) పాములు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. కానీ వాటిపై అవగాహన లేకపోవటంతో మనుషులు వాటిని శత్రువుల్లా చూస్తారు. వేటాడి వెంటాడి అంతం చేస్తారు. వాటి పరిరక్షణ మేరకు జులై 16న ప్రపంచ పాముల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పాముల పరిరక్షణకు చేపట్టాల్సిన అంశాలను జడ్చర్లలోని జీవవైవిద్య సంరక్షణ, విద్యా కేంద్రంలోని అధ్యాపకుడు, స్నేక్ క్యాచర్ సదాశివయ్య తెలిపారు. పాములు కనిపిస్తే సమాచారం అందించాలని, వాటిని చంపరాదని, వాటి వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.

# సీనియర్ నాయకులపై కక్ష పూరిత బహిష్కరణ

### - పార్టీ నిబంధనల ప్రకారం షాకోస్ నోటీస్ ఇవ్వాలి




తొర్రూర్ జులై 16 (నిజం చెప్పుతాం)మహబూబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరణ వేటుపడిన నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఒంటెద్దు పోకడలతో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి వ్యవహరిస్తున్నారని, పార్టీ నడిపే తీరు సరిగా లేదని, మమ్మల్ని సస్పెండ్ చేసే అధికారం మండల పార్టీ నాయకులకు లేదని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ లైన్ దాటలేదని, మమ్మల్ని సస్పెండ్ చేసే ముందు పార్టీ నిబంధనల మేరకు షోకాజ్ నోటీసులు అందించాల్సి ఉందని స్పష్టం చేశారు. అదేమీ లేకుండా సస్పెండ్ చేసే అధికారం మండల అధ్యక్షునికి లేదన్నారు. పార్టీకి నష్టం చేకూర్చే విధంగా ఝాన్సీ రెడ్డి వ్యవహరిస్తుందని, ఆమె విధానాలను వ్యతిరేకించే వారిపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుర్తురు మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, పంజాల శంకర్ ముత్యం అన్వేష్, సోమవారం మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, నాయకులు చిట్టి మల్ల మహేష్, గొడిశాల నవీన్, ధర్మారపు మహేందర్, తదితరులు ఉన్నారు.

# డాక్టర్ జగదీశ్వర్ గారికి “మెడికల్ ఎక్సలెన్స్ అవార్డు

### - మహబూబాబాద్ టీజీవో శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం



మహబూబాబాద్, జులై, 16,టౌన్ రిపోర్టర్, హెచ్చు ప్రవీణ్( నిజాం న్యూస్ )గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్ నందు సివిల్ సర్జన్ ఆర్ యం. ఓ గా సేవలందిస్తున్న డాక్టర్ జగదీశ్వర్ గారు, వైద్య సేవలలో నిస్వార్థంగా చేసిన విశేష సేవలకు గుర్తింపుగా లి“మెడికల్ ఎక్సలెన్స్ అవార్డు %-% 2025”లికు ఎంపిక అయిన సందర్భంగా ఈ అవార్డు డాక్టర్స్ డే సందర్భంగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ %-% హైదరాబాద్ వారు రాజ్ భవన్, హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ గారి చేతుల మీదుగా జిష్ణు దేవ్ ప్రదానం వర్మ గారి చేతుల మీదుగా ప్రదానం చేయబడింది ఈ అవార్డు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని, మహబూబాబాద్ జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ జగదీశ్వర్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, కార్యదర్శి కొప్పు ప్రసాద్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ వేల్పుల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ్లా నాయిక్, జిల్లా ట్రెజరీ అధికారి సత్యనారాయణ, పబ్లిసిటీ సెక్రటరీ రాజేంద్ర ప్రసాద్, సభ్యులు వాల్యా, రవీంద్ర కుమార్, జర్నలిస్టులు, మట్టూరి నాగేశ్వరరావు, జెల్లి శ్రావణ్ కుమార్, రాధాకృష్ణ అజయ్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు అలాగే టీజీవో నాయకులు రామకృష్ణ, శ్రీనివాసు, షబ్బీర్ పాషా, రూపేష్ గార్లు పాల్గొని అభినందనలు తెలిపారువక్తలు మాట్లాడుతూ %-% “డాక్టర్ జగదీశ్వర్ గారి నిస్వార్థ వైద్యసేవలు రాష్ట్రస్థాయిలో మహబూబాబాద్ జిల్లా పేరును దిగ్విజీకృతం చేసిందని ఈ అవార్డు జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.

# ఎటూరునాగారం ఎఎస్పి శ్రీ శివమ్ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు



ములుగు జిల్లా ప్రతినిది జూలై 16 (నిజం చెపుతాం), ఈరోజు ఏటూరు నాగారం గిరిజన భవన్ లో ఏటూరునాగారం ఏ ఎస్ పి శ్రీ శివం ఉపాధ్యాయ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు సైబర్ క్రైమ్ మరియు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ శివమ్ ఉపాధ్యాయ మాట్లాడుతూ దేశానికి యువతే ప్రధాన సంపద అని కావున యువత చెడుదారులు పట్టకుండా ఒక గమ్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించుటకు నిరంతర కృషి చేయాలని సూచించారు. అలాగే సైబర్ క్రైమ్ ఫై వివరిస్తూ ఎవరు కూడా సైబర్ క్రైమ్ బారిన పడవద్దని అపరిచిత వ్యక్తుల నుండి ఈ వీడియో కాల్స్ మరియు లింక్స్ వచ్చిన యెడల వాటిని అటెండ్ చేయకుండా విస్మరించాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ క్రైమ్ కి గురి అయినా యెడల వెంటనే 1930కి కాల్ చేయాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై న్. రాజ్ కుమార్, కళాశాలల అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# “కుక్కల దాడిలో 15 మేక పిల్లల మృతి



జడ్చర్ల జులై16, (నిజం చెపుతాం)”దారుణ ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి %-% రైతుకు వ్యక్తిగతంగా పరామర్శ, తక్షణ సాయం రాజపూర్ మండలంలోని కుచ్చరక్కల్ గ్రామంలో 15 మేక పిల్లలు కుక్కల దాడిలో మృతి చెందాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గ్రామానికి చేరుకొని బాధిత రైతు మల్లయ్య గారిని పరామర్శించారు. వెంటనే రూ. 25,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ధ్రువ బాధిమి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఘనంగా పుట్టినరోజు వేడుకలు

### - గవర్నమెంట్ హాస్పటల్లో పండ్లు పంపిణీ చేసిన నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి



గూడూరు ప్రతినిధి జులై 16 నిజం చెబుతాం గూడూరు మండలం లో నెక్కొండ వ్యవసాయమార్కెట్ కమిటీ ఆధ్వర్యములో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి గవర్నమెంట్ హాస్పిటల్ పండ్ల పంపిణీ చేయడం జరిగింది యి కార్యక్రమంలో నెకొండ మార్కెట్ వైస్ ఛైర్మెన్ ఎడ్ల నరేష్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్ గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి. మహబూబాబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. మార్కెట్ డైరెక్టర్ సమ్మెట శ్రీను,మండల కాంగ్రెస్ నాయకులు పేరాల సురేందర్.మంగీలాల్ బాల శ్రీను జగన్ యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్. మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్. యస్. యస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం



:- ఆర్మీజవాన్లకు సన్మానం బయ్యారం:జులై. 16.(నిజం చెపుతాం)బయ్యారం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ కోదండ రామచంద్రస్వామి దేవస్థానం, గంధంపల్లి గ్రామంలోని రామాలయంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ మానుకోట జిల్లా బౌతిక్ జంపాల సోమయ్య, ఆర్ఎస్ఎస్ మానుకోట పూర్తి కాలం కార్యకర్త సందీప్, ఆర్ఎస్ఎస్ జిల్లా బాధ్యులు రమేష్,బయ్యారం మండల ఇన్చార్జి బాణోత్ రాందాస్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు తుమ్మల శ్రీనివాసరావు, ఊకె రామూర్తి,కోశాధికారి దాసరి క్రాంతి,మండల కమిటీ సభ్యులు కూరియాల చంద్రయ్య,దేరంగుల రాంబాబు ,వన్నల రుద్రయ్య, వాన్నం రామారావు,అడపు జై,బిజ్జ కనకయ్య,చాట్ల లక్ష్మీ పత్తి,మహేష్ , పృధ్వి కుమార్,మేడే ఉ ప్పేంద్ర,దికొండ వెంకటేశ్వర్లు తదితరులు బయ్యారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాను తుపాకుల సతీష్,ఆర్మీ జవాన్ గా పనిచేస్తున్న తుపాకుల రాజులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దేశ రక్షణకై తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సరిహద్దుల్లో తమ కర్తవ్యాలను నిర్వహిస్తున్న ఆర్మీ జవాన్లను సన్మానించడం మనందరికీ గర్వకారణమని తెలియజేశారు.

# విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయి....



మహబూబాబాద్, జూలై.16, టౌన్ రిపోర్టర్ హెచ్చు ప్రవీణ్ (నిజాం న్యూస్ ) బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని (ఎన్ ఐ సి) మీటింగ్ హాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విజ్ఞానవంతమైన సమాజానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని, గ్రంథాలయాల అభివృద్ధి ,గ్రంథాలయ పన్ను పై ఆధారపడి ఉంది కాబట్టి, జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వసూలు చేసినటువంటి గ్రంథాలయ పన్ను ఎప్పటికప్పుడు, జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించి, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని అధికారులతో అన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి కోసం అధికారుల సహకారంతో పాటు ,ప్రజల భాగస్వామ్యం మహా దాతల ,దాతృత్వం, ఔదార్యం ఎంతైనా అవసరం ఉ ందని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల అభివృద్ధి కోసం సహకరించి, విజ్ఞాన వంతమైన, సమాజం కోసం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్ ,మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయ్ ఆనంద్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నిరంజన్, తొర్రూరు మున్సిపల్ కమిషనర్. వి., శ్యాంసుందర్, జిల్లా ఆడిట్ అధికారి మాన్వి జగన్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ లావణ్య, సీనియర్ ఆడిటర్ సంపత్, కే దేవేందర్, రుద్రారపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలి

### - రైతులకు ఆయిల్ పామ్ సాగు, లాభాలపై అవగాహన కల్పించాలి.
### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) జులై16 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లాలోని రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారుబుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆయిల్ పామ్ సాగుపై వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సంయుక్త సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగురైతులకులాభదాయకమని వ్యవసాయ ఉద్యాన శాఖలు సంయుక్త కృషి తో 2025 26 సాగు లక్ష్యాలను పూర్తి చేయాలనీ తెలిపారు. అలాగే మండల వ్యవసాయ అధికారి వారిగా సాగు లక్ష్యాలను నిర్దేశించి, పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు.పంట మార్పిడి ద్వారా ఆయిల్ పామ్ పంట సాగు పై రైతులకు అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అవగాహన సదస్సులు, ప్రచారం నిర్వహించాలని సూచించారు. పామ్ ఆయిల్ పంట సాగు ద్వారా రైతులకు అనేకలాభాలుచేకూరుతాయని, ప్రభుత్వం కల్పించిన సబ్సిడీ, రాయితీల వివరాలనుతెలియపరచాలన్నారు.జిల్లాలో మండలాల వారిగా ఏ ఈ ఓ క్లస్టర్ వారిగా 5 ఎకరాలు పైబడిన రైతుల వివరాలను, బోరు సౌకర్యం కలిగిన రైతులను గుర్తించి ప్రతి ఒక్కరిని ఆయిల్ పామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో మొత్తం 5000 ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేయాలని, నిర్దేశించిన టార్గెట్లను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సంజీవ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, వ్యవసాయ , ఉద్యాన అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఇంటిపై సారంగపూర్ పోలీసుల దాడి

### - 07 మంది అరెస్ట్, రూ.38,340 నగదు,7 మొబైల్స్ స్వాధీనం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 16 (నిజం చెపుతాం)సారంగపూర్ మండలం అడెల్లి గ్రామంలోని అద్దెకు ఇచ్చిన ఒక ప్రైవేట్ భవనంలోని గదిలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని అందిన సమాచారం ఆధారంగా, సారంగపూర్ ఎస్ఐ శ్రీకాంత్ మరియు కానిస్టేబుల్ సిబ్బంది హుటాహుటిన దాడి నిర్వహించారు.దాడిలో పేకాట ఆడుతున్న 7 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.38,340/- నగదు, 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇలాంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా పేకాట, మట్కా, జూదం లాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహించిన,



నిషేధిత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు సేవించిన సరఫరా చేసిన స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా, డయల్ 100 ద్వారా లేదా 8712659599 నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని, వివరాలు తెలిపిన వారి విషయాలు గోప్యం గా ఉంచబడతాయని తెలిపారు.

# ఎన్‌డిఆర్ఎఫ్ టీం విన్యాసాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

### - జిల్లాలో విపత్తుల పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 16 (నిజం చెపుతాం)జిల్లాలో వర్షాలు, అకాల వరదలు సంభవించిన సందర్భంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం చించోలి.బి సమీపంలోని ప్రభుత్వ మైనారిటీ పాఠశాలలో నిర్వహించిన విపత్తు నిర్వహణ శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి వచ్చిన ఎన్‌డిఆర్ఎఫ్ బృందం సహాయక విన్యాసాలు, ప్రజలకు అవగాహన కల్పించే ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించి, బృంద సభ్యుల పనితీరును అభినందించారు. వారి వద్ద ఉన్న ఆధునిక పరికరాల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో అవి ఎలా ఉపయోగపడతాయన్న అంశాలపై కలెక్టర్ అధికారులనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా గోదావరి స్వర్ణ, ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాలు, జీఎన్ఆర్ కాలనీ తదితర లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరదల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టేందుకు జిల్లా స్థాయిలో ఫ్లడ్ మాన్యువల్ తయారు చేసినట్లు పేర్కొన్నారు.కడెం, ఖానాపూర్, సారంగాపూర్,



దస్తురాబాద్, బైంసా మండలాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు గత 15 రోజులుగా ఎన్‌డిఆర్ఎఫ్ బృందం పనిచేస్తుందని తెలిపారు. వరదల వలనప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విపత్తు సమయంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూమ్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మైనార్టీ పాఠశాల ప్రాంగణంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసీల్దార్ రాజు, ఎంపిడిఓ లక్ష్మీకాంతం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 16 (నిజం చెపుతాం)జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు.బుధవారం నిర్మల్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటైన చిన్నపిల్లల వైద్య విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, చిన్నారులకు అన్ని రకాల వైద్య సేవలు మెరుగ్గా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఔట్ పేషెంట్ వార్డుల్లో చికిత్స కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కాలానుగుణ వ్యాధుల కారణంగా రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. రోజువారీగా ఓపీ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రిలోని మందుల గదులు, టీకా నిల్వలపై వివరాలు తెలుసుకుని, అవసరమైనన్ని మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలతో వైద్యం అందించడం జరుగుతుందని



భరోసా కల్పించారు. అనంతరం ల్యాబొరేటరీ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న పరీక్షల వివరాలు తెలుసుకుని, అవసరమైన అన్ని రోగ నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రిలో పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.అంతకుముందు జీడియాట్రిక్ వార్డును పరిశీలించిన కలెక్టర్, వృద్ధులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. అవసరమైతే అదనపు సిబ్బంది నియమించి, పరిశుభ్రత, ఔషధాల లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే, అవుట్‌పోస్ట్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ఏర్పాట్లను మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో ఆసుపత్రి పర్యవేక్షకుడు గోపాల్ సింగ్, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలి

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 16 (నిజం చెపుతాం బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ కళాశాలలలో మౌలిక వసతులు కల్పించేందుకు నిర్వహించిన సమీక్షా సమావేశం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యా బోధనతో పాటు, మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో మొత్తం 13 ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయని, 2417 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాల సంఖ్యను పెంచేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మెరుగైన విద్య బోధనతో పాటు అవసరం ఉన్న కళాశాలల్లో పైకప్పుల లీకేజీలు, మరమ్మత్తులు, అదనపు మరుగుదొడ్లు, ఫ్లోరింగ్, ఆర్. ఓ ప్లాంట్, తలుపులు, కిటికీలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు నివేదిక అందజేయాలని సూచించారు. అవసరమైన



చోట ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా పనులు చేపట్టాలని, దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డిపి ఓ శ్రీనివాస్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, కళాశాలల ప్రిన్సిపల్స్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జీవో 49 రద్దు చేయాలని మంత్రికి వినతి పత్రం అందజేత

అదిలాబాద్ జులై16,(నిజం చెపుతాం న్యూస్) అదిలాబాద్ జిల్లా మాజీ ఎంపీ సోయం బాపూరావు జీవో 49 చేసి, ఆదివాసి హక్కులను కాపాడాలని బుధవారం హైదరాబాదులో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కలిసి సాల్వతో సన్మానించి,వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో



నూతనంగా నిర్మించే చెక్ డ్యములకు రూపాయలు 6 కోట్లు మంజూరు చేయాలని కోరారు. జీవో 49 తో 339 ప్రభావిత గ్రామాల లో ప్రజలు ఆందోళన చెందుతున్నారని మాజీ ఎంపీ సోయం బాబురావు మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ చత్త చాటాలి

ఇచ్చోడ జులై 16,(నిజం చెపుతాం న్యూస్) రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో బీఆర్ఎస్ సత్తా చాటాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకులకు సూచించారు. బుధవారం హైదరాబాద్ లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ యాదవ్ కేటీఆర్ ను కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కాంగ్రెస్ వైఖరిని ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే అనిల్ యాదవ్ మాట్లాడుతూ తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు బోథ్ ,ఇచ్చోడ ఎంపీపీలు తుల శ్రీనివాస్, నిమ్మలపితం రెడ్డి, మాజీ ఎంపిటిసి శివ రెడ్డి,మాజీ సర్పంచ్ సిరీస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# వంద రోజులు ప్రణాళిక స్వచ్ఛంతకాంపిటేషన్ ఘనంగా నిర్వహించిన మున్సిపాలిటీ అధికారులు

హుజూర్ నగర్ జులై 16 నిజం చెపుతాం న్యూస్ పురపాలక సంఘ కార్యాలయం హుజూర్ నగర్ 100 రోజుల ప్రణాళిక స్వచ్ఛత కాంపిటీషన్ లో భాగముగా పురపాలక సంఘ కార్యాలయ ఉద్యోగులు అందరికీ ఆటల పోటీలు అనగా క్రికెట్, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించుట జరిగినది మరియు గ్రీన్ వుడ్ పాఠశాల మరియు ఎన్ ఎస్ వి క్యాంపు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణం పరిశుభ్రత పై డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించి మొదటి బహుమతి పొందిన ఎస్.కెసఫియా తనీమ్, 8 వ తరగతి, సిహెచ్ శ్రీకాంత్, 10 వ తరగతి మరియు 2 వ బహుమతి %ణ%. నేహ శ్రీ, 6 వ తరగతి, వివేక్ 9 వ తరగతి పొందిన వారికి బహుమతులు ప్రధానం చేయుట జరిగినది ఇట్టి కార్యక్రమములో పురపాలక సంఘ కమీషనర్. కె. శ్రీనివాస్ రెడ్డి పిఈటి గ్రీన్ వుడ్ మరియు



ఎన్ఎస్పి క్యాంపు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు పురపాలక సంఘ అన్ని విభాగముల విభాగాధిపతులు కార్యలయ సిబ్బంది మరియు మెప్మా ఆర్ పిలు అందరు పాల్గొన్నారు

# డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం

హుజూర్ నగర్ జూలై 16 నిజం చెపుతాం న్యూస్ దగ్గుపాటి బాబు రావు మాట్లాడుతూహుజూర్ నగర్ ప్రైవేట్ హాస్పిటల్ లో గర్భసంచి ఆపరేషన్ కి ఓ పాజిటివ్ బ్లడ్ కావాలని డి ఎస్ఆర్ ట్రస్ట్ దగ్గుపాటి బాబురావు కి ఫోన్ చేయటంతో బాబురావు వెంటనే స్పందించి నాగుల్ మీరా కి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే కోదాడ బ్లడ్ బ్యాంక్ వెళ్లి రక్తం ఇవ్వటం జరిగింది అనంతరం బాబురావు మాట్లాడుతూ రక్తదానం సేవ మాత్రమే కాదు ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలి. సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తే మానవత్వమే మీకు పాదాభివందనం చేస్తుంది



సాటి మనిషిని బ్రతికించాలనే దయా గుణం, సరిపడు ఆరోగ్యం ఉంటే చాలు రక్తదానం చేయవచ్చు నాగుల్ మీరా కి డిఎస్ఆర్ ట్రస్ట్ తరపున ప్రత్యేక ధన్యవాదాల

# ఉత్తంకుమార్ రెడ్డి పేదల పెన్నిధి..

### - నాలుగు లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

గరిడేపల్లి జూలై 17 (నిజం చెపుతాం) బుధవారం రోజు గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో అనారోగ్యానికి పాలైన నిరుపేదలైన కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎనిమిది మందికి సహాయార్థం సహాయం చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్మియా మరియు గ్రామ శాఖ ఆధ్వర్యంలో కీత సోమయ్య నర్సింగ్ వెంకటేశ్వర్లు, టి కృష్ణమూర్తి, రామ్మూర్తి,



సైదులు, నాగయ్య, కనకమ్మ, షేక్ మేరా తదితరులు పాల్గొన్నారు.

# బిల్ కలెక్టర్ జేఏసీ జిల్లా కోశాధికారిగా కొండ సైదులు

గరిడేపల్లి జులై 17 (నిజం చెపుతాం) బుధవారం రోజు గరిడేపల్లి మండలం గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ల జేఏసీ జిల్లా సమావేశం నందు జిల్లా కోశాధికారిగా కొండ సైదులు ను ఎన్నుకున్నారు. ప్రస్తుతం గరిడేపల్లి మండల అధ్యక్షులుగా కొనసాగుతున్న సైదులును జిల్లా కోశాధికారిగా నియమించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్కే నాయుడు సమక్షంలో ఈ ఎన్నిక జరిగినట్లు సైదులు గౌడ్ తెలిపారు.




# సిఆర్‌పిసి 145 సెక్షన్ ఉల్లంఘన.. ఆరోపణ



### - అటవీ హక్కుల నిబంధనలు ఆదివాసులకు వర్తిస్తాయి..
### - ఐ టి డిఎ. పిఓ. తేల్చాలని.. డిమాండ్.. పాయం సత్యనారాయణ

చర్ల జూలై 16 (నిజంచెపుతాం) మండలంలోని కుదునూరులోని ఆర్వో ఎఫ్ ఆర్ భూముల్లో సిఆర్పిసి 145 సెక్షన్ ఉల్లంఘించారంటూ గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ ఆరోపించారు ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తాహసిల్దార్ ఎం శ్రీనివాస్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ఏరియాలో కేంద్ర ప్రభుత్వం చేసిన అటవీ హక్కుల నియమ నిబంధనలు ఆదివాసీలకు వర్తిస్తాయా లేదా అన్న విషయం ఐ టి డి ఏ పి ఓ తేల్చాలని డిమాండ్ చేశారు పోడుబొమ్మల సమస్యల్లో 2018లో గిరిజనుడు బోతారే రాఘవయ్య ను అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు అలాంటి గిరిజన ఇతరులకు కొన్ని పార్టీల నాయకులు సపోర్టు చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు సిఆర్పిసి 145 సెక్షన్ గిరిజనేతరులపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు పోడు భూముల సమస్యను అధికారులు ఎన్నాళ్లు పరిష్కరించకుండా ఉంటారని ఆరోపించారు త్వరలో సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు ఈ వినతిపత్రం ఇచ్చిన ఇర్పా ప్రకాష్ పూనెం వరప్రసాద్ కారం సుధాకర్ లక్ష్మి తెల్లం గంగమ్మ కారం విజయ సున్నం భవాని తదితరులు పాల్గొన్నారు



# పటేల్ రోడ్ మెయిన్ రోడ్డుకు మహర్దశ..

**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో 9మీటర్ల వెడల్పు సీసీ రోడ్డు**



షాద్ నగర్ జులై 16 (నిజం చెపుతాం )బిషాద్ నగర్ పట్టణంలోని పటేల్ రోడ్డు ప్రముఖ రహదారి మెయిన్ రోడ్డు ను 9 మీటర్ల వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మించడానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్ణయం తీసుకున్నారు. మొదట నాలుగున్నర మీటర్ల రోడ్డును అధికారులు మంజూరు చేయగా ఒక కోటి రూపాయలు నిధులతో దీనిని నిర్మించేందుకు ముందుకు వచ్చారు అయితే.. మారుతున్న పరిణామాలు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య, మజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం తదితరులు కలిసి సమస్యను వివరించారు దీంతో ఎమ్మెల్యే శంకర్ దీని పరిశీలించి తొమ్మిది మీటర్ల వెడల్పుతో రోడ్డు వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు దీనికి సంబంధించి అదనపు నిధులను కూడా మంజూరు చేసేందుకు అంగీకరించారు. షాద్ నగర్ పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య ఆధ్వర్యంలో పటేల్ రోడ్ ప్రధాన రోడ్డు విస్తరణ పనులను స్వయంగా బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం అప్ప, పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకులు మన్నే రవి, యువ నాయకులు నీరటి వాసు, రాజమోని జగదీశ్వర్, రాజమోని నర్సింగ్ రాజ్, సుంకర సత్యనారాయణ, రాజమోని యాదగిరి, మన్నే పార్థు, అఫ్జల్ బాయ్, మార్కెట్ ఖలీమ్, దేవగిరి గణేష్, మున్సిపల్ అధికారులు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

# ఉప్పల్ మిని శిల్పారామంలో హస్తకళ ఉత్పత్తులు

**- అలరించిన కథక్ కూచిపూడి నృత్యం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 16 (నిజం చెపుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో నిర్వహిస్తున్న థెమటిక్ ఎక్సహిబిషన్ ఎంతగానో ఆకట్టుకుంటుంది. హస్తకళా ఉత్పత్తులు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీవల్లి రావు మోహన్ రెడ్డి ప్రసాద్ రావు శిష్య బృదం కథక్ కూచిపూడి నృత్య ప్రదర్శన కావించారు. కూచిపూడి లో నమశ్శివాయతే, గణేశా కౌతం, కొలువైతివారంగా సాయి, బ్రోవభారమ, జతిస్వరం అంశాలను యశస్వినీ, ఉశస్విని, మోక్ష, మోక్షిత, రిథిమా, ధ్రువి లు ప్రదర్శించారు. కథక్ నృత్య ప్రదర్శనలో గణేశా వందన, సరస్వతి వందన,చాప్ తిలక్, తుమ్మేటి, తరణ , శివ వందన అంశాలను కళాకారులూ మాన్య, యశస్వినీ , కుందనికా, శ్రిత, అక్షిత, ముకుంద, ఇందిరా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులను పరిశీలించిన కలెక్టర్ బి. సత్య ప్రసాద్



జగిత్యాల, జూలై 16 (నిజం చెపుతాం). ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులు లను ప్రారంభించేలా అధికారులు చూడాలి ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇండ్లనిర్మాణాలను కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు. కలెక్టర్ వెంట. మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ హౌ సింగ్ పిడి ప్రసాద్.మల్లాపూర్ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి మల్లాపూర్ తహసిల్దా%ఎస్త్ర%ర్ రమేష్. మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా





**-ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**
**-రాజపేట మండలంలో పలు అభివృద్ధి శంకుస్థాపనలు**

రాజపేట,జూలై16( నిజంచెపుతాం)ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు,రాజపేట మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేశారు. పిట్టలగూడెంలో సీసీ రోడ్డు, సోమవారంలో ఎస్సీ కమ్యూనిటీహాల్,బొందుగుల లో సీసీ రోడ్డు,పారుపల్లి గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, ఎమ్మెల్యే సొంత నిధులతో వాటర్ ప్లాంట్, కురుమ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పారుపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత పాలకులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా విస్మరించారని, కానీ ప్రజా పాలన ప్రభుత్వంలో 18 నెలల్లోనే వందలాది కోట రూపాయలతో అభివృద్ధి పనులు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని, త్వరలోనే నియోజకవర్గంలో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గ తీర్చిదిద్దుతానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గంలోని పేదలకు 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల సొంతింటి కల నిజం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ నాయక్, బాలరాజు, నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, బల్ల యాదేశ్, ఇంజ నరేష్,శీతల వీరయ్య, తహసిల్దార్ అనిత, ఎంపీడీవో నాగవేణి మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ వోసీ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 16(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గం నిజాంపేట్ మండలం ఎర్రగుంట తండా (నాగాధర్) చెందిన గామిని బాయ్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ వోసీ చెక్కును బుధవారం లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పండరి, మున్సిపల్ వైస్ చైర్మన్ పరశు రాం, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మల్గొండ,మాజీ కౌన్సిలర్ విట్టల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ కో ఆప్షన్ సభ్యులు లయాక్, మచ్చేందర్,నాగరాజు, గుండప్ప, పండరి, తదితరులు ఉన్నారు.

# నూతన మినర్వా రెస్టారెంట్ ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 16(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ నుండి వరంగల్ బై పాస్ రోడ్ వద్ద నూతన మినర్వా ఫ్యామిలీ రెస్టారెంట్ పార్టనర్స్ రెడ్డి ప్రణీత్,కొత్త కాపు న్రూపేష్ రెడ్డి, మనీ కాంత్ రెడ్డి, షైనీ రెడ్డి ఆధ్వర్యంలో నూతన మినర్వా హొటల్ బ్రాంచెస్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు సినీగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య,గ్రంథాలయ చైర్మన్ ఆవేజ్ చిస్తీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి మినర్వా ఫ్యామిలీ రెస్టారెంట్ ను వ్యాపార సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేసి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే నాణ్యమైన ఆహారం అందించి వినియోగదారుల ఆదరణ పొందాలని సూచించారు. భువనగిరి పట్టణం బైపాస్ వద్ద ఇలాంటి పెద్ద పెద్ద హొటల్స్ రావడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో పొత్నాక్ ప్రమోద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, తంగళ్ళపల్లి రవికుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ,భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యేల్లంల సంజీవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,సేవాలాల్ జిల్లా అధ్యక్షులు పిట్టల బాలరాజ్,యూత్ కాంగ్రెస్ నాయకులు,భువనగిరి మాజీ కౌన్సిలర్స్,వివిధ పార్టీల నాయకులు,భువనగిరి పట్టణ వ్యాపార వేత్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నారాయణఖేడ్‌కు రానున్న జాతీయ ఎస్టీ కమిషన్



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 16 (నిజం చెపుతాం)జాతీయ ఎస్టి కమిషన్ న్యూఢిల్లీ గురువారం రోజున నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం గైరాన్ తాండ (వంగ్దల్) గ్రామాన్ని ఉదయం 10 గంటలకు మౌలిక సదుపాయాల దృష్ట్యా సందర్శించడం జరుగుతుందని నారాయణఖేడ్ రెవెన్యూ డివిజనల్ అధికారి అశోక్ చక్రవర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.

# చికిత్స పొందుతూ గీత కార్మికుడు మృతి



మాడ్గుల జులై 16 (నిజం చెపు తాం):మాడ్గుల మండలంలోని నల్లవారి పల్లి గ్రామానికి చెందిన గజ్జ చంద్రయ్య గౌడ్(55) ఈనెల 11న తాటి చెట్టు పై నుండి కిందపడి హైదరాబాద్ లోని కామినేని వైద్యశాలలో గత ఐదు రోజులుగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని మండల గౌడ సంఘం అధ్యక్షుడు గౌని నరసింహ గౌడ్ చెప్పారు.మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని మృతుని కుటుంబ సభ్యులు, మండలం గౌడ సంఘం అధ్యక్షుడు గౌని నరసింహ గౌడ్, గ్రామస్తులు ప్రభుత్వానికి కోరారు.

# ఘనంగా పేర్వాల జంగారెడ్డి జన్మదిన వేడుకలు.





డిండి జులై 16 నిజంచెపుతాం : డిండి మండల పరిధిలోనివావిల్ కోల్ గ్రామం లో ప్రజా నాయకుడు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వాళ్ల సమస్యలను తీర్చే నాయకుడు ,డిండి మండలం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు దేవరకొండ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి జన్మదిన వేడుకలను , ఆయన వెన్నంటి వుండి ఆయన బాటలో నడిచే ఒర్సు ముత్యాలు , జంగారెడ్డి జన్మదినాన్ని గుడిలో పూజలు చేసి పండ్ల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ జంగారెడ్డికి జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన నిండు నూరేళ్లు చల్లగా దీవించాలని ఆ దేవునికి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అనిఆయన అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి..**

మాడ్గుల జులై 16 (నిజం చెపుతాం):ముఖ్యమంత్రి సహాయనిధి ఆపద సమయంలో నిరుపేదలకు కొండంత అండ అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన గంగాపురం నరసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యశాలలో చికిత్స పొంది సంవత్సర క్రితం ముఖ్యమంత్రి సహాయనిధికి సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి సహకారంతో దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 50 వేల రూపాయలు మంజూరు అయ్యాయి.ఈ మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధిత కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంల కల్వకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాదేమోని దళపతి గౌడ్, పాలకూర్ల శ్రీనివాస్ గౌడ్,బొడ్డు యాదయ్య, ఎరుకల శివకుమార్ గౌడ్, ఆర్ఎంపీ డాక్టర్ పెంటమల్ల శ్రీశైలం, భాస్కర్ ముస్తఫా,రవీందర్, రాజు,మదార్,ఆర్కంటి రవీందర్,తదితరులు పాల్గొన్నారు.



# రానున్న స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పట్టుకొమ్మలుగా పనిచేయాలి

**- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 16(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించి ఢిల్లీకి రాజు అయిన తల్లికి కొడుకే అయినట్లుగా అధికారికంగా ఎమ్మెల్యే అయిన ఎంపీ అయిన మంత్రి అయిన పార్టీకి అందరం విధేయులమని పార్టీ కార్యాలయం గుడి లాంటిది కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రావడం ఎన్నో సంవత్సరాలుగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లేకపోవడం ఇప్పుడు కార్యాలయాన్ని ఏర్పరచుకోవడం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండం సంజీవరెడ్డిని అభినందించడం అభినందిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మన కుటుంబ సభ్యునిగాను భావించడం అధికారంలో ఉన్న నా మంత్రి పదవినైన కార్యకర్త ద్వారానే వచ్చిందని నేను భావిస్తున్నాను కావున రానున్న స్థానిక సంస్థ ఎన్నికలు అవి కార్యకర్తల ఎన్నికలు కాబట్టి కార్యకర్తలను గెలిపించే బాధ్యత ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ప్రత్యేకంగా యాదాద్రి భువనగిరి జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి సర్పంచులుగా ఎంపీటీసీలుగా జెడ్పిటిసిలుగా మున్సిపల్ కౌన్సిలర్,ఎంపీపీలుగా అన్నిటిని కైవసం చేసుకునే విధంగా స్థానిక ఎమ్మెల్యేలతో సర్దుబాటులు చేసుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గెలిపించే బాధ్యత ఆనాడు నన్ను భువనగిరి



పార్లమెంటు సభ్యునిగా గెలిపించి పునర్జన్మనిచ్చిన ఈ ప్రాంత కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలకు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ద్వారా అన్ని పనులను ప్రజా సమస్యలను అనునిత్యం పరిష్కరించే విధంగా జిల్లా మండల పట్టణ పార్టీ అధ్యక్షులను కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండం సంజీవరెడ్డి,జై బాబు జై భీమ్ జై సంవిధాన్,రాష్ట్రస్థాయి కోఆర్డినేటర్ పూతన ప్రమోద్ కుమార్,జనగాం ఉపేందర్ రెడ్డి,యేల్లంల సంజీవరెడ్డి,బర్రె జహంగీర్,యాదగిరి గౌడ్,పడిగెల ప్రదీప్,పిట్టల బాలరాజ్,శ్యామ్ గౌడ్,మార్కెట్ చైర్మన్ వెంకటేశం కృష్ణారెడ్డి,సిరికొండ శివకుమార్,గుమ్మిడి రమేష్,రాచమల్ల రమేష్, మంచు కంటి కృష్ణమూర్తి,సామల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

తుర్కపల్లి, జూలై 16(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి సహకారంతో మంజూరైన 60,000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బిల్యా నాయక్ తండాకు చెందిన భూక్య రమేష్ కు కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొంది కోరుకున్న బాధిత కుటుంబానికి ఆర్టిఐ కమీషనర్ సహకారంతో చెక్కును అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కోట సురేష్, బండారి శ్రీను, పిడుగు రమేష్ పాల్గొన్నారు.



# బయ్యారం మండలంలో గంజాయి కలకలం...?

బయ్యారం: జులై.16.(నిజం చెపుతాం)మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఇల్లందు -గంధంపల్లి ప్రధాన రహదారిపై బుధవారం కొత్త పేట పంచాయతీ పరిధిలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠాని పోలీసులు పట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారు ఎవరు..? ఎన్ని కేజీలు గంజాయి దొరికిందో..? పూర్తి వివరాలు పోలీసులు వెల్లడిస్తే గాని మరింత సమాచారం వెలువడే అవకాశం ఉంది.దీనిపై ఎస్సై తిరుపతినీ వివరణ కోరగా గాంజా రవాణా చేస్తుండగా కొంత మందిని పట్టుకొని కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.పూర్తి వివరాలు త్వరలో వెల్లడి చేస్తామని తెలిపారు.




# భార్య చేతిలో భర్త బలి...

**- హత్య చేసి ఆక్సిడెంట్ గా చిత్రీకరించే ప్రయత్నం**

**- అక్రమ సంభంధమే హత్యకు కారణం**

ఆత్మకూర్(ఎం) జులై 16(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామానికి చెందిన వస్తుపుల స్వామి ఆత్మకూర్ లో సోనాలిక ట్రాక్టర్ షోరూంలో మేనేజర్ గా పనిచేస్తున్నారు వస్తుపుల స్వామి మరియు అతని స్నేహితుడు మద్దికుంట వీరబాబు వలిగొండ లో పని ఉందని చెప్పి అక్కడ నుండి భువనగిరి లో పని ముగించుకొని తిరిగి స్వగ్రామం పల్లెర్ల కి పల్సర్ బైక్ పై వస్తు ఉండగా రాత్రి 12 గంటల సమయంలో కాటేపల్లి బ్రిడ్జి దగ్గర మామిడి తోట దగ్గర వెనక నుండి షిఫ్ట్ కార్ తో వెంబడించి ఢీ కొట్టారు రోడ్డుమీద వెళ్తున్న వాహనదారులు చూసి పల్లెర్ల గ్రామ వాసి అని తెలుసుకోనీ వారి బంధువులకు సమాచారం ఇవ్వగా వారి బంధువులు ఆక్సిడెంట్ జరిగిన ప్రదేశానికి వెళ్లి వారిని భువనగిరి ఏరియా దావఖాన కి తీసుకు వెళ్లగా స్వామి మరణించాడని డాక్టర్లు చెప్పారు మృతునికి ఇద్దరు కుమార్తెలు శ్రీ హరిణి శ్రీనంద కుమారుడు శ్రీ మణికంఠ ఉన్నారు కుటుంబ సభ్యులు బంధువులు అందరూ ఆక్సిడెంట్ అని అనుకున్నారు. ఆక్సిడెంట్ జరిగిన ప్రదేశాన్ని యాదగిరిగుట్ట ఏసీపీ, సీఐ మూటకొండూర్ ఎస్సై పరిశీలించి పూర్తిగా విచారణ చేసి



ఆక్సిడెంట్ కాదు హత్యకు కుట్ర అని తెలిసింది. ఈ హత్యకు నలుగురు ప్రధాన నిందితులుగా గుర్తించారు. ప్రధాన నిందితురాలు స్వామి భార్య స్వాతి ఆమె సోదరుడు మహేష్,రామలింగ స్వామి, అని విచారణలో తెలిసింది.అద్దె కారు తీసుకొని పక్క ప్లాన్ తో హత్య చేశారు.పోలీసుల విచారణలో వస్తుపుల స్వాతి మరొక యువకుడితో అక్రమ సంభందం పెట్టుకున్నది ఇద్దరి మధ్య తడుచు గొడవలు జరుగుతున్నాయి ఆమె సోదరుడు ప్రియుడు సాయంతో హత్య చేశారు స్వామినీ హత్య చేశారు. శోక సంద్రంలో బంధువులు కుటుంబ సభ్యులు నిందితులను కఠినంగా శిక్ష పడేలా చేయాలనీ అన్నారు

# మండుతున్న ఎండలతో ఎండిపోతున్న వరి నార్లు...

**-ట్యాంకర్ లతో వరి నారుకు బిందెలతో నీరు సరఫరా.**

బయ్యారం :జులై.16.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో తీవ్ర వర్షా బావ కారణంగా , మండుతున్న ఎండలు రైతుల కండ్లెదుట వరి నారు మడులు ఎండి పోవడం గమనించి వాటర్ ట్యాంకర్ లతో నీటిని తెచ్చి వాటిని తుడుపు తున్నట్లు రైతులు తెలిపారు.వివరాలలోకి వెలితే కస్తూరి నగరం గ్రామంలో కొంత మంది గిరిజన రైతులు 25 కేజీలు జై శ్రీరాం విత్తనాలను సుమారుగా 15 వందలకు కొనుగోలు చేశామని,నారు ఎండి పోయిన తరువాత వర్షాలు పడితే, సమయానికి నారు లేక పోతే పొలం బీడు అవుతుందని



వ్యయ ప్రయాసాలను లెక్క చేయకుండా నారుకు బుధవారం నీటిని అందించి బ్రతికిస్తున్నామని తెలిపారు.

# వ్యాధి నిరోధక టీకాలు తప్పకుండా,వేయించాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 16 (నిజం చెపుతాం)బుధవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. చిన్నారులకు టీకాలు వేస్తున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా, సకాలంలో వేయించాలని సూచించారు.టీకాల సమాచారం ఎప్పటికప్పుడు చేరవేయాలని సూచించారు. వంద శాతం పిల్లలకు టీకాలు వేయాలని, వారి సమాచారం ఎప్పటి కప్పుడు అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు.డైబెటిక్ కూడా పరీక్షలు చేసి మందులు ఇవ్వాలన్నారు

# తుర్కపల్లి మండల కుమ్మరి సంఘం కన్వీనర్ గా దేవరుప్పల ఐలయ్య...

**- యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**

తుర్కపల్లి: జూలై 16(నిజం చెపుతాం)తుర్కపల్లి మండల కేంద్రంలో కమిటీని దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగినది.యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల అడహక్ కమిటీ కన్వీనర్ గా దేవరప్పల ఐలయ్య మరియు కో కన్వీనర్ గా నాగాయపల్లి శివరాములు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు తుర్కపల్లి మండల సభ్యులుగా జూవిలీకపల్లి ఆంజనేయులు, దేవరుప్పల మల్లేష్, ఇంద్రపాల సత్యనారాయణ అల్లాదుర్గం కరుణాకర్, రేణిగుంట భాస్కర్, ఆలేటి శ్రీశైలం,బేతాళ బిక్షపతి,జాగిలాపురం సత్యనారాయణ, కొలనుపాక కొండల్ దుబ్బాక పాండు, దుబ్బాక భాస్కర్, ఇంద్రపాల బాలకృష్ణ, అల్లాదుర్గం సత్యనారాయణ, కొలిచిలిమి రాజు, ఇంద్రపాల ఆనంద్, జీవిలీకపల్లి మహేష్, చిగుళ్ల బాలకృష్ణ, జీవిలీకపల్లి రాజు, నాగాయపల్లి వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. హక్కులు పొందాలంటే ఐక్యత



కీలకం. కుమ్మరి కులాభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేయాలని గ్రామ గ్రామాల ఉన్న కుమ్మరులను ముందుకు తీసుకురావాలని, వారి యొక్క అభివృద్ధికి కృషి చేయాలని మన హక్కుల సాధనకు కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తోపాటు కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ మరియు జిల్లా సభ్యులు శనగరపు కృష్ణ మరియు తుర్కపల్లి కుమ్మరి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలి





**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 16 (నిజం చెపుతాం)ఖిల్లా గణపురం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈ సందర్భంగా ఆయన అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలను నాటారు.నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని ఆయన అధికారులకు, గ్రామస్తులకు సూచించారు.కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చిన ఆయనకు గ్రామస్తులు సాధర స్వాగతం పలికి మోటార్ సైకిల్ పై ర్యాలీగా మొక్కలు నాటేందుకు బయలుదేరారు.

# విద్యార్థులందరికి కంప్యూటర్ శిక్షణ ఇవ్వాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 16 (నిజం చెపుతాం) బుధవారం శ్రీరంగాపురం మండలకేంద్రంలోని జడ్పహెచ్ ఎస్ బాలికల పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్ ను తనిఖీ చేశారు.కంప్యూటర్ శిక్షణ ఇస్తున్న అన్ని పాఠశాలల్లో ఇంటర్నెట్ సమస్య లేకుండా నాణ్యమైన ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకోవాలని, విద్యార్థులు కృత్రిమ మేధస్సు శిక్షణ తీసుకునేటప్పుడు హెడ్ సెట్ తప్పకుండా పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఇచ్చిన యూజర్ ఐ.డి ఎవరి ఐ.డి వారే వాడేవిధంగా చూడాలని సూచించారు.పదోతరగతి విద్యార్థులు గణితంలో మంచి పట్టు సాధించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పలు గణిత ప్రశ్నలను సంధించి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సిబ్బంది కి సూచించారు. కలెక్టర్ వెంట టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.



# చట్టాలపై అవగాహన సదస్సు..

**- సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 16 (నిజం చెపుతాం)బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీవాణి డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ విద్యాసంస్థలోకి కొత్తగా చేరుతున్న విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ లకు పాల్పడే ప్రమాదం ఉందని వివరించారు. ర్యాగింగ్ వల్ల ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు.ర్యాగింగ్ లకు



స్వస్తి పలికేందుకు ప్రత్యేక చట్టాలు రూపొందించారని వివరించారు. విద్యార్థులు తమ మెరుగైన భవిష్యత్తు నిర్మాణం కోసం లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు మరియు మోటార్ వెహికల్ యాక్ట్, పోక్సో యాక్ట్, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.కార్యక్రమంలో పానల్ లాయర్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు విమల మరియు రమ్యకృష్ణ విద్యార్థులు, పాల్గొన్నారు.

# కొండుబొట్ల వారి పాలెం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పల్లం సరోజిని



బాపట్ల( నిజం చెపుతాం )బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం కేబి పాలెం గ్రామంలోని 121వ బూత్ లో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు నరేంద్ర వర్మ గారి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఇంటింటికి వెళ్లి, 4000 రూపాయలు పెన్షన్ పెంపు, తల్లికి వందనం,సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు,ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు హామీ అమలు చేస్తారని,కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తుందని, ప్రతి హామీ అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ బాబు , ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకి ప్రజల ధన్యవాదాలు తెలియజేస్తున్నారని బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలోగ్రామ్ పార్టీ అధ్యక్షులు ఎం కొండలు, బూత్ కన్వీనర్ ఎం ప్రతాప్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని సన్మానించినా గద్వాల కృష్ణ మాదిగ

**- గద్వాల కృష్ణ మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 16 (నిజం చెపుతాం) హైదరాబాదులోని (జూబ్లీహిల్స్ మినిస్టర్స్ క్వార్టర్స్ ) మంత్రివర్యులను వారి నివాసం లో నేడునూతనంగా రాష్ట్ర క్యాబినెట్లో షెడ్యూల్ కులాల అభివృద్ధి మరియు గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిగా పదవీ, బాధ్యతలు చేపట్టిన మాన్యశ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మాదిగ ఉద్యోగుల సమైక్య వనపర్తి జిల్లా కమిటీ తరపున కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగాగద్వాల కృష్ణ మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ,ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్లో మాదిగలకు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శాసనసభ్యులను తీసుకోవడం ద్వారా మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేసినట్టు అయిందని తెలియజేశారు. అదేవిధంగా మంత్రివర్యుల ద్వారా రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల యొక్క సమగ్ర అభివృద్ధి మరియు గిరిజన మరియు మైనార్టీ వర్గాలకు విద్య,ఉద్యోగ, ఉపాధి,రాజకీయ రంగాల్లో ఆయా వర్గాలకు అన్యాయం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.మంత్రివర్యుల సన్మాన కార్యక్రమంలో ఎం.ఈ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య, ఎం.ఈ.ఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు గోర్ల బాలరాం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కేశపోగు కేశవులు, ఎంఈఎఫ్ నాయకులు ఉషోదయ, శుభోదయ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లకు అండదండగా ఉంటా





**- ఎమ్మెల్యే మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 16 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లందరికీ తాను ఎల్లవేళలా అండగా ఉంటారని ఎలాంటి సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి పట్టణంలోని ఎం వై ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఫోటోగ్రాఫర్లకు సంఘం తరపున అందించే రాష్ట్రస్థాయి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లందరికీ తాను ఎల్లవేళలా అండదండగా ఉంటానని ఫోటోగ్రాఫర్ల సంఘానికి కావలసిన సంఘ భవన నిర్మాణాన్నీ త్వరలోనే ఏర్పాటు చేసుకుందామని ఎమ్మెల్యే అన్నారు.సోనీ కంపెనీ తరపున నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్లకు వీడియో గ్రాఫర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం నాయకులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంను ఉద్యోగ ఉపాధి కేంద్రంగా మారుస్తాం





**- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర.**

మచిలీపట్నం, జూలై 16,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరోమచిలీపట్నం ను రాబోయే కాలంలో ఉద్యోగ ఉపాధి కేంద్రంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మచిలీపట్నం ఆంధ్ర జాతీయ కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేలాను మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముందుకు వెళు తున్నామని అన్నారు.గతంలో విజన్ 2020 అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో ప్రయత్నాలు చేశారని గుర్తు చేశారు.అయితే దానిని తూట్లు పొడుస్తూ,గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అరాచక పాలనలోకి నెట్టిందని విమర్శించారు.దేశంలోనే హైదారాబాద్ నగరాన్ని ఐటి కేంద్రంగా తీర్చి దిద్దిన ఘనత చంద్రబాబు కే దక్కిందని అన్నారు.గతంలో సిమ్మెన్స్ కంపెనీ ఏర్పాటుకు మనరాష్ట్రంలో ప్రయత్నాలు చేస్తే దానిని వైసిపి నిర్వీర్యం చేశారని ఆరోపించారు.మనదేశంలో యువతకు కొదవ లేదనీ,వారే మనకు ఉన్న గొప్ప ఆస్తి అని చెప్పారు.వారికి సరైన ఉపాధి అవకాశాలు కల్పిస్తే, మనదేశానికి తిరుగు లేదని స్పష్టం చేశారు.అంతకంటే ముందు మనలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించు కోవాలని సూచించారు.బందరులో పర్యాటక రంగం అభివృద్ధి చెందితే మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ముఖ్యంగా ప్రారంభంలో యువత జీతం గురించి ఎక్కువగా ఆలోచించ కూడదని అన్నారు.భవిష్యత్ లో జరిగే ప్రయోజనం గురించి మాత్రమే ఆలోచించాలని సూచించారు.కాగా తొలుత జాబ్ మేళాలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ,ప్రైవేటు సంస్థలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డి.కే.బాలాజీ,జిల్లా ఎస్పీ గంగాధరరావు,టిడిపి నాయకులు మహమ్మద్ ఇలియాస్ పాషా,పి.వి.ఫణి కుమార్,గోపీచంద్,తదితరులు పాల్గొన్నారు.

# చందాపూర్ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 16 (నిజం చెపుతాం) వనపర్తి పట్టణం నుంచి చందాపూర్ గ్రామం వరకు నిర్మించే రోడ్డు నిర్మాణాన్ని బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు.శ్రీనివాసపురం వరకు నిర్మించే సిసి రోడ్డు పనులను నాణ్యవంతంగా చేపట్టాలన్నారు.రోడ్డు వెడల్పును తగ్గించకుండా చూడాలని సూచించారు.స్థానిక నాయకులు అధికారులతో సమన్వయమై పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని గ్రామస్తులకు రాకపోకులకు ఇబ్బంది రాకుండా చూడాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్టపాకుల మహేష్, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ, బ్రహ్మం చారి, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ద్రాక్షారామ సొసైటీ చైర్మన్ ముప్పన పల్లి గణేష్ ను అభినందించిన మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. జూలై 16..నిజం చెపుతాం న్యూస్రామచంద్రపురం మండలం ద్రాక్షారామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ముప్పనపల్లి గణేష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, జనసేన నాయకులు చిక్కాల దొరబాబు, చిక్కాల సుబ్రహ్మణ్యేశ్వరరావు అభినందనలు తెలిపారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ... రైతుల సంక్షేమానికి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జనసేన యువత గాదంశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సైన్స్ ఉద్యమంలో కీలకపాత్రధారి

**- కామ్రేడ్ గోళ్ళమూడి చిరస్మరణీయుడు**
**- సీపీఎం ఘన నివాళి**



కాకినాడ, జూలై 16 (నిజం ప్రతినిధి): ఉపాధ్యాయుడుగా విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే ప్రజా సైన్స్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గోళ్ళమూడి నాగేశ్వరరావు చిరస్మరణీయుడని మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మీడియా బాబురావు కొనియాడారు.జూలై 14వ తేదీన మరణించిన గోళ్ళమూడి నాగేశ్వరరావుకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళులు అర్పించే కార్యక్రమం బుధవారం సుందరయ్య భవన్లో జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్ మిడియం బాబూరావు, కరణం ప్రసాదరావు, దువ్వ శేషబాబ్జీ, జి బేబి రాణి తదితరులు గోళ్ళమూడి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మిడియం బాబూరావు మాట్లాడుతూ గోళ్ళమూడి నాగేశ్వరరావు ఉపాధ్యాయుడుగా యుటిఎఫ్ ఉద్యమంలో పనిచేస్తూనే తన సేవలను మరింత విస్తృత పరచడానికి ప్రజా సైన్స్ ఉద్యమాన్ని ఎంచుకుని ఒక దశలో అవిశ్రాంతంగా పనిచేసారని కొనియాడారు. 1991లో అక్షర గోదావరి ఉద్యమంలో ఆచారి మాస్టారుతో కలిసి ఆయన చేసిన కృషి, అక్షర కళాయాత్ర జిల్లా కో ఆర్డినేటర్గా నిర్వహించిన బాధ్యత మరువలేమన్నారు. రిటైర్ అయిన తరువాత కాకినాడ నగర పాలక సంస్థలో సిపిఎం కార్పొరేటర్గా ప్రజాసేవ లో మన్ననలు పొందారన్నారు. కరణం ప్రసాదరావు, దువ్వ శేషబాబ్జీ, జి బేబి రాణి, మల్లిఖార్జునరావు, సురేంద్ర తదితరులు మాట్లాడుతూ నాగేశ్వరరావు మాస్టారు మానవ సంబంధాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. నిరంతర అధ్యయనంతో అభ్యుదయ మార్గంలో పయనిస్తూ సిద్ధాంతం విషయంలో రాజీ లేకుండా నడిచారని తెలిపారు. కార్పొరేటర్గా నిజాయితీ పని చేసారన్నారు. సామర్లకోటలో ప్రజా సంఘాల భవన నిర్మాణానికి కావలసిన స్థలం ఏర్పాటుకు తనవంతు పాత్ర పోషించారన్నారు. కాకినాడ సుందరయ్య భవన్ నిర్మాణ కమిటీ కన్వీనర్గా ఎనలేని కృషి చేసారన్నారు. గోళ్ళమూడి నాగేశ్వరరావు చిరస్మరణీయుడు అని, ఆయన ఆశయ సాధనకు నేటి తరం కృషి చేయాలన్నారు.సభకు సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు ఆహ్వానం పలుకగా సీనియర్ నేత కె సత్తిరాజు వందన సమర్పణ చేశారు. ఈ సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సిహెచ్ రాజ్ కుమార్, నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, రూరల్ కమిటీ సభ్యులు అజయ్ కుమార్, రామకృష్ణలతో పాటు కె. వీరబాబు, మేడిశెట్టి వెంకట రమణ, జి అప్పారెడ్డి, కర్రి నాగేశ్వరరావు, జి తాతారావు, యు. సత్యనారాయణ, టి రాణి, అనపర్తి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# చీరాల మున్సిపాలిటీ చైర్మన్ గా సాంబశివరావు ఏకగ్రీవం

బాపట్ల (నిజం చెపుతాం) చీరాల నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మీంచాల సాంబశివరావు కి జిల్లా ఇన్ ఛార్జ్ మినిస్టర్ కొలుసు పార్థసారథి , ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, మరియు చీరాల ఎమ్మెల్యే యం యం కొండయ్య, బుడా చైర్మన్, బాపట్ల జిల్లా టిడిపి అధ్యక్షులు రాజశేఖర్ బాబు తో కలిసి పదవీ బాధ్యతల ప్రమాణ పత్రాన్ని అధికారులు మరియు కూటమి నాయకులు తో కలసి అందజేయడం జరిగింది



# సమ్మెట శ్రీనివాసరెడ్డి కుటుంబానికి అండగా తాండ్ర సాంబశివరావు

బాపట్ల (నిజం చెపుతాం) బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం సమ్మెట వారి పాలెం గ్రామంలో అగ్నికి ఆహుతి అవ్వటం వలన సర్వం కోల్పోయిన భాదితులు సమ్మెట శ్రీనివాసరెడ్డి గృహాన్ని పరిశీలించి ఆ కుటుంబానికి 12,500/- రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇచ్చిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ సైనికులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది



# కూటమి పాలనలో ప్రజలు సుభిక్షం...





### - శాసనసభ్యులు వనమాడి కొండబాబు

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూలై 16 :-కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉన్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 46 డివిజన్, సాయంత్రం 30 వ డివిజన్ నందు పర్యటించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉన్నారని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తుందని, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలే తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రంధి నారాయణరావు (బాబ్జి), బచ్చు శేఖర్, పిన్నమరెడ్డి బుజ్జి, ఆమన్ జైన్, దంగేటి సతీష్, పంది లక్ష్మి, కొండపాణి సాయి భరత్, వెత్స మురళి, తోట శ్రీనివాసరావు, పాబోలు పున్నయ్య, చిన్న గంధం సురేష్, గోకవాడ రామకృష్ణ, కోరుపూడి సుబ్రహ్మణ్యం, తలారి వెంకటలక్ష్మి, అద్దేపల్లి గంగరాజు, కొల్లి అపరంజి, పెద్దిరెడ్డి సుబ్రహ్మణ్యం, మనోరమ, కానమూరు వైకుంఠ రావు, వంకా కృష్ణ, కొండ, వేణు, సతీష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పాడ సముద్ర కోతకు శాశ్వత పరిష్కారం

### - రూ.323 కోట్లతో రక్షణ గోడ :ఎంపీ తంగేళ్ల



పిఠాపురం కాంసెన్సీ యూ కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్ )జులై 16కాకినాడ ఎంపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లా తీర ప్రాంతం సముద్రం కోత నివారణకు రూ 323 కోట్ల తో శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదన రక్షణ గోడా నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం సుముకుత వ్యక్తం చేసింది అని కాకినాడ ఎంపీ తంగిలి ఉదయ శ్రీనివాస్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తీవ్ర అలల కారణంగా తీర ప్రాంతం క్రమేపి క్షీణించిపోతుందన్నారు.మూడు దశాబ్దాలుగా సగటు ఏడాదికి 1.23 మీటర్లు భూమి కోతకు గురవగా. 2017బి 18 లో 26.3 మీటర్లు కు పెరగడం ఆందోళనకు గురి చేస్తుందన్నారు. తీర ప్రాంతం గ్రామాలైన ఉప్పాడ, నేమం ,అమీనాబాద్, సుబ్బంపేట ,కొమరగిరి ,కోనపపేట, తదితర ప్రాంతాల్లో మత్స్యకార గ్రామాలు రహదారులు ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు శాశ్వత పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో కేంద్ర హెూమ్ శాఖ ప్రతినిధులతో చర్చించి మార్చి 17న డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీకి లేఖ రాసి ఏపీ ప్రభుత్వం అందించిన ప్రాజెక్ట్ రిపోర్ట్ ఆమోదించాలని కోరమన్నారు కేంద్రం ప్రతిపాదనలు చెన్నైలో నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ కి పంపగా 323 కోట్ల వ్యయంతో టెట్రాపాడ్ ల ఆధారంగా శాశ్వత రక్షణ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని ఎంపీ వివరించారు దీనిపై ఈనెల 20న ఢిల్లీలో కేంద్ర హెూం శాఖ కార్యదర్శి అధ్యక్షతన సబ్ కమిటీ సమావేశం కానుందని తెలిపారు

# బదిలీ పొందిన ఉపాధ్యాయులకు ఘన సత్కారం

నిజంచెపుతాం బిక్కవోలు ప్రతినిధి జులై 16 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విశేష సేవలు అందించి బదిలీపై వేరే పాఠశాలకు వెళ్లిన ఏడుగురు ఉపాధ్యాయులకు పాఠశాల తరపున అభినందన సత్కార సభను ఏర్పాటు చేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ కోనాల సత్తిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు పాఠశాల వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువరాజా రెడ్డి వ్యాఖ్యాతగా ఈ అభినందన సత్కార సభలో బదిలీ పొందిన ఎస్ వి వి ప్రసాద్ రావు, టీ జయ కృష్ణారెడ్డి, వి శ్రీనివాసుల రెడ్డి,సాంసన్ వెంకట్రావు,దాక్షాయని లను ఘనంగా విద్యార్థుల సమక్షంలో సత్కరించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విశేషమైనటువంటి సేవలను పందలపాక పాఠశాలకు ఉపాధ్యాయులకు అందించి బదిలీపై వెళ్లడం కొంత బాధగా ఉన్నప్పటికీ వృత్తిరీత్యా బదిలీ తప్పదు కాబట్టి వారి అనుకున్నటువంటి స్కూల్ కి మంచి చేయాలని వారందరినీ కోరారు వక్తలు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలను కీర్తించారు అనంతరం పందలపాక ఉన్నత పాఠశాలకు బదిలీపై విచ్చేసిన ఉపాధ్యాయులను సాదరంగా స్వాగతం పలికారు కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పంపన వీర సత్యనారాయణ, ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరి రెడ్డి,తల్లిదండ్రులకమిటీ సభ్యులు జక్కా వీరభద్రం, నాగరత్నం, ఉపాధ్యాయులు వెంకటరమణ,భద్రరావు, నాగబాబు, విజయలక్ష్మి,సూరిబాబు, శ్రీనివాసు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ, శ్రీశ్రీశ్రీ మహంకాళి దేవాలయం 103 వ వార్షిక బోనాల మహెూత్సవం...





గండిపేట్, జులై 16 (నిజం చెపుతాం): శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ మహంకాళి దేవాలయం 103 వ వార్షిక బోనాల మహెూత్సవంలో భాగంగా మంగళవారం ఉమ్మడి బోనాల పూజా కమిటీ అధ్యక్షుడు శ్రీ దొర్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బ్రోచర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. సబ్జిమండిలోని మహంకాళి, నల్ల పోచమ్మ దేవాలయ ఘటం ఊరేగింపు మంగళవారం వైభవంగా జరిగింది. టప్పా చబుత్ర, లోధ్ క్షత్రియ నగర్ మలైమెట్ నటరాజ్ నగర్, కుమ్మరవాడి తదితర వీధుల గుండా సాగిన ఘటం ఊరేగింపునకు అన్ని ప్రాంతాల్లో ప్రజలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి బోనాల పూజా కమిటీ ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్, కోశాధికారి దేశబోయిన గోపాల్ , సలహాదారులు కట్ట రాజయ్య, సేనాపతి చంద్రశేఖర్, గూడబోయిన శివరత్నం, జలగరి వేణు, కట్ట శివరాజ్, బుర్ర వేణు కుమార్, కట్ట నర్సింగ్ రావు, అవుశెట్టి శ్యామ్ సుందర్, గుడుమని అశోక్ కుమార్, గాండ్ల నిరంజన్ బాబు, ప్యాట నంద కిషోర్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుప్పడం పట్టు చీరలకు జాతీయ స్థాయి అవార్డు చేనేతలకు అంకితం... జిల్లా జె.కలెక్టర్ వెంకట మురళి

బాపట్ల( నిజం చెపుతాం ) "ఒక జిల్లా-ఒక ఉత్పత్తి" పేరుతో కుప్పడం పట్టు చీరలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డును చీరల చేనేతలకు అంకితం చేస్తున్నానని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు. కుప్పడం పట్టు చీరలకు కేంద్రం ఇచ్చిన జాతీయస్థాయి అవార్డును అందుకుని బాపట్లకు చేరిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి వివిధ శాఖల జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి సన్మానించారు. శాలువలు కప్పి, పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. శతాబ్దాలుగా చేనేతల కృషి ఫలితమే కుప్పడం పట్టు చీరలకు జాతీయస్థాయి గుర్తింపు లభించిందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వారు పడుతున్న కష్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయన్నారు. చీరాల కుప్పడం పట్టు చీరలు ఎప్పటినుంచో ప్రాచుర్యం పొందాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో వెలుగులోకి వచ్చిందన్నారు. చీరాల కుప్పడం పట్టు చీరలకు ఢిల్లీలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జాతీయ స్థాయి అవార్డు, గౌరవం చేనేతలకే చెందుతుందన్నారు. కుప్పడం పట్టు చీరలను ఆన్ లైన్ వ్యాపార వేదికకు అనుసంధానం చేయాలన్నారు. సూర్యలంక బీచ్, వాడరేవు బీచ్ వద్ద, చీరాల పట్టణం, బాపట్ల పట్టణంలోని ప్రధాన కూడలిలో కుప్పడం పట్టు చీరల ప్రదర్శన, అమ్మకాలు జరపాలన్నారు. పొదుపు సంఘాల ద్వారా సంబంధిత నాలుగు ప్రాంతాలలో దుకాణాలు ఏర్పాటుచేసి, వ్యాపారాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. దేశమంతా ప్రాచుర్యం పొందిన కుప్పడం పట్టు చీరల ఉత్పత్తి విస్తృతం కావాలని, చేనేత కుటుంబాల్లోని నిరుద్యోగులు ఆసక్తిగా చేనేత వృత్తిలోకి అడుగులు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంచి ధరలు రావాలి, చేనేత వృత్తి లాభదాయకంగా మారాలి, చేనేతలకు మరింత ప్రయోజనం కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాసరావు, సిపిఓ షాలెంరాజు, డిపిఓ ప్రభాకర్ రావు, డ్వామా పిడి విజయలక్ష్మి, బాపట్ల, రేపల్లె ఆర్డీవోలు పి.గ్లోరియా, రామలక్ష్మి, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డీఈవో నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి ని విధుల నుండి తొలగించాలి టీజీవిపి డిమాండ్

### - ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రటరీ కొట్టూరి ప్రవీణ్ కుమార్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 16 (నిజం చెపుతాం) నిర్మల్ పట్టణంలోని విన్నర్ పాఠశాల రెండు బ్రాంచులుగా ఏర్పడి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా నిర్మల్ జిల్లా డీఈవో పట్టించుకోకపోవడంలో మతలాబు ఏమిటి అని టీజీవీపి ప్రశ్నిస్తోంది. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకం గా సమయపాలన పాటించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలుమార్లు డీఈఓ కు వినతిపత్రం ఇచ్చిన స్పందన లేదు. తన విధులను విస్మరించిన డి ఇఓ ను వెంటనే సస్పెండ్ చేయాలని టీజీవీపి డిమాండ్ చేస్తుంది.అలాగే విన్నర్ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పాఠశాల నిర్వహిస్తున్న విద్యా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. 3 బ్రాంచ్ లు నడిపిస్తున్న విన్నర్ పాఠశాలల కు ఎటువంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా సెలబస్ తీసుకుని వచ్చి ఐఐటి, జేఈఈ ,మెయిన్స్ వంటి ఫేక్ మాటలు చెప్పి అడ్మిషన్ చేయించుకొని విద్యార్థులపై ఒత్తిడి చేస్తూ సిలబస్ నిర్వహిస్తున్నారని అంటున్నారు. వెంటనే ఉన్నత అధికారులు కల్పించుకొని పాఠశాల సమయ పాలన సమయసారని పాటించేలాగా చర్యలు తీసుకోవాలని టీజీవీపీ తరపున కోరుతున్నాం. లేనిచో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నామముతెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ మరియు ఉమ్మడి కొట్టురి ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమంలో. బోథ్ నియోజక వర్గ సతీష్ పట్టణకో కన్వీనర్ సాయిచరణ్ రాథోడ్ అర్జున్ రాథోడ్ సచిన్ రాథోడ్ ఆకాష్ రాథోడ్ గణేష్ జాదవ్ ప్రమోద్

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో పోలీసు భరోసా కార్యక్రమం

### - విద్యార్థినులకు అవగాహన కల్పించిన పోలీసులు

గరిడేపల్లి జులై 16 (నిజం చెపుతాం) కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "పోలీసు భరోసా" కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ పాఠశాల స్థాపన లక్ష్యం పేద మరియు వెనుకబడిన తరగతుల బాలికలకు ఉత్తమ విద్య అందించడమేనని పేర్కొన్నారు. విద్యార్థినులు చదువుపై ఆసక్తి చూపించి క్రమశిక్షణతో కూడిన జీవితం గడపాలని సూచించారు. సమాజంలో మహిళల ప్రాధాన్యత ఎంతో ఉందని, వారు మానసికంగా ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. వారు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై స్పష్టత ఇచ్చి, చిన్నప్పటి నుంచే బాలికలు తమ సురక్షిత పరిధిని అర్థం చేసుకోవాలన్నారు. చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన, మంచి స్నేహితులతో కలిసిమెలిసి ఉండడం, ఇబ్బందులను ఉపాధ్యాయులకు తెలియజేయడం వంటి విషయాలపై వివరంగా మాట్లాడారు. విద్యార్థినులు చదువుకునే వయస్సులో ప్రేమ వంటి ఆకర్షణలకు లోనై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఆత్మహత్యల ధోరణిని వీడాలని, ఏవైనా వేధింపులు ఎదురైతే వాటిపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే, వారు తమ లక్ష్యాలను స్పష్టంగా ఎంచుకుని కష్టపడి చదివి భవిష్యత్తు పునాది వేసుకోవాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తెచ్చేలా ప్రవర్తించాలన్నారు. బాలికల రక్షణ చట్టాలు, షీ టీమ్స్, పోలీసు శాఖ లక్ష్యాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ ఐ చలికంటి నరేష్, కస్తూర్భ స్కూల్ ఎస్ఓ శైలజ, 9 మంది మహిళా కానిస్టేబుళ్లు, పోలీసులు, విధ్యార్ధినులు పాల్గొన్నారు.

